

కలెక్టరేట్లో మినీ కాన్ఫరెన్స్‌హాల్ ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కలెక్టరేట్‌లో ఆధునీకరించిన మినీ కాన్ఫరెన్స్ హాల్ కలెక్టర్ పి.కోటేశ్వర రావు, జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం అక్కడే జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. కర్నూల్ మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజతో పాటు డిఆర్ఒ నాగేశ్వరరావు ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మండలి జాబితాలో బోగస్ ఓటర్లు

- తూతూమంత్రంగానే దరఖాస్తుల పరిశీలన - అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గిన యంత్రాంగం
- ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ హైస్కూల్ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉన్న ఓటర్ జాబితాలో పదోతరగతి కూడా పాస్ కానటువంటి యువకుడుని పట్టభద్రుల మండలి జాబితాలో ఓటరుగా నమోదు చేశారు. కోడుమూరు పట్టణంలోని ఓ ప్రయివేటు స్కూల్ ఇటీవలనే హైస్కూలుగా అప్‌గ్రేడ్ అయితే ఇప్పుడు అక్కడ ఏకంగా 17 మంది ఓటర్లను నమోదు చేశారు. ఇలా శాసనమండలి ఓటర్ల జాబితాను పరిశీలిస్తే పెద్ద ఎత్తున బోగస్ ఓటర్లు కనిపిస్తారు. అధికార పార్టీ నేతల వత్తిళ్లకు అధికార యంత్రాంగం తలొగ్గి పెద్ద ఎత్తున బోగస్ ఓటర్లను నమోదుకు సహకరించింది. మార్చి నెలలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు , ఉపాధ్యాయ శాసనమండలి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్సీలు అయినా వెన్నపూస గోపాల్ రెడ్డి, కత్తి నర్సింహారెడ్డిల పదవీకాలం మార్చి లో ముగుస్తుండడంతో ఈ స్థానాలకు ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహించేందుకు సన్నద్ధమైంది. ముందుగా ఓటర్ల జాబితా తయారీకి ఎన్నికల సంఘం పూర్తి చేసింది. ఇటీవలనే ఎన్నికల సంఘం తుది ముసాయిదా ఓటర్ల జాబితాను కూడా ప్రకటించింది. కర్నూలు జిల్లాలో పట్టభద్రుల మండలి ఓటరు జాబితాలో మొత్తం 61,684 మంది ఓటర్లు ఉన్నారు. ఉపాధ్యాయుల మండల ఓటరు జాబితాలో 5,364 మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. అధికార పార్టీ నేతలు ఈ రెండు స్థానాలను ఎలాగైనా గెలవాలని నెపంతో పెద్ద ఎత్తున బోగస్ ఓటర్లను నమోదు చేయించారు. ఈ ఓటర్ జాబితాలో పట్టభద్రులు కాకపోయినా వారిని కూడా భారీగా నమోదు చేయించారు. జిల్లాలో అధికారపార్టీ తరపున శాసనమండలి ఎన్నికలకు పర్యవేక్షిస్తున్న ఓ నేత కనుసన్నల్లోనే బోగస్ ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగింది. సదరు అధికార పార్టీ నేత అన్ని మండల తహశీల్దార్ కార్యాలయాలకు వారు నమోదు చేసిన దరఖాస్తులను తప్పనిసరిగా ఓటరు జాబితాలో చేర్పించాలని ఆదేశాలు కూడా జారీ చేసినట్లు తెలిసింది. రెవెన్యూ అధికారులు కూడా దరఖాస్తులను పరిశీలన చేయకుండానే ఓటర్లుగా నమోదు చేసేశారు. ఉపాధ్యాయ మండల స్థానానికి పోటీ చేస్తున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల సంఘం నేత కావడంతో ఈ పాఠశాలలో భారీగానే బోగస్ ఓటర్లు నమోదు చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో కనీసం స్కూల్ అసిస్టెంట్ స్థాయి బోధించేటువంటి ఉపాధ్యాయులను మండలి ఓటరు జాబితాలో నమోదు చేయించాల్సి ఉంటుంది. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఓటరు నమోదు సంబంధించి డిఇఒ కౌంటర్ ఫైల్ చేసిన వాటిని మాత్రమే రెవిన్యూ అధికారులు పరిగణలోకి తీసుకోవాలి. జిల్లా విద్యాశాఖ అధికారులు కూడా ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే కౌంటర్ సంతకం చేసి నమోదుకు అధికార పార్టీ నేతలకు సహకరించినట్లు కూడా సమాచారం. బోగస్ ఓటర్ల నమోదుపై అనేకసార్లు ప్రజా సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకున్న పాపాన పోలేదు. ఆ సంఘాలు ఇచ్చిన జాబితాలపై కూడా ఎక్కడ పరిశీలన చేయకుండానే పెద్ద ఎత్తున బోగస్ ఓటర్ల నమోదుకు అధికారులు పరోక్షంగా సహకరించారు. బోగస్ ఓటర్ల నమోదు ప్రక్రియపై పూర్తిస్థాయిలో పరిశీలన చేసి అర్హులను మాత్రమే చేర్చాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

కర్నూలు జిల్లాలో ఓటర్ల జాబితా వివరాలు

ఉపాధ్యాయ మండలి స్థానం		పట్టభద్రుల మండల స్థానం	
పురుషులు	: 2,987	పురుషులు	: 42,097
స్త్రీలు	: 2381	మహిళలు	: 19,586
మొత్తం	: 5364	ఇతరులు	: 01

స్పందనకు 71 ఫిర్యాదులు



ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ డి. ప్రసాద్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందన కార్యక్రమానికి మొత్తం 71 ఫిర్యాదులు అందాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...రైతులు పండించిన వరి బస్తాలను ఒక కమిషన్ ఏజెంట్ తీసుకువెళ్లి వ్యాపారస్తులకుఅమ్మి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు జోహారాపురం చెందిన వెంకటరాముడు ఫిర్యాదు చేశారు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇస్తామని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేశారని కర్నూలుకు చెందిన పద్మజ ఫిర్యాదు చేశారు. అమడగుంట్ల గ్రామంలో కొందరు వ్యక్తులు కలిసి ల్యాండ్ మాఫియా చేస్తున్నారని కోడుమూరు మండలం, అమడగుంట్ల గ్రామానికి చెందిన సయ్యద్ అబ్దుల్ రసూల్ ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ డిపార్టుమెంటులో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఒక వ్యక్తి డబ్బులు తీసుకొని మోసం చేశారని కర్నూలు చెందిన ప్రశాంత్ కుమార్ ఫిర్యాదు చేశారు. వి వి ద.´ కంపెనీలలో డబ్బులు పెట్టుబడి పెడితే 75 రోజుల్లో రెండింతలు అవుతుందని చెప్పి ఒక వ్యక్తి మోసం చేశారని కర్నూలు కృష్ణానగర్ చెందిన శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్బంగా జిల్లా ఎస్‌పి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పిలు వెంకటాద్రి, నాగభూషణం, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు ఉన్నారు.

స్పందనపై కలెక్టర్ అసంతృప్తి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులు వచ్చినప్పటికి ఎక్కడ ఫలితం మాత్రం లేదని కలెక్టర్ పి కోటేశ్వర రావు అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యల వినతుల జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్‌రామ సుందర్ రెడ్డి తో కలిసి స్వీకరించారు. అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగా మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ 5 దరఖాస్తులు రీ ఓపెన్ అయ్యాయని, ఇవి రిపీటెడ్‌గా అవుతున్నాయన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆర్థిక అంశాలకు సంబంధించిన దరఖాస్తులు అయితే ఆ విషయాన్ని తెలియచేసే ఆప్షన్‌ను ఉపయోగించుకోవాలన్నారు. జగనన్నకు చెపుదాం ద్వారా జిల్లాకు చెందిన స్పందన అర్జీలు 83 వచ్చాయని, వాటిపై విచారణ చేసి వెంటనే నివేదిక అందజేయాలన్నారు. స్వయాన ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లో వస్తున్న అంశాలపై ఎప్పటికప్పుడు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.



స్పందనలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ కోటేశ్వరరావు

8న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

ఈనెల ఎనిమిదిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ఎపిపిఎస్‌సి నిర్వహించనున్నట్లు కలెక్టర్ పి. కోటేశ్వరరావు వెల్లడించారు. సోమవారం గ్రూప్ 1 పరీక్షల నిర్వహణపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు 29 పరీక్ష కేంద్రాలకు 29 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించామని తెలిపారు. చిన్న పొరపాటు కూడా జరగకుండా పరీక్షలను నిర్వహించాలని కలెక్టర్ నోడల్ అధికారులను ఆదేశించారు. ఆయా పరీక్ష కేంద్రాలను సందర్శించి, మౌలిక వసతులు ఉన్నాయా లేదా పరిశీలించి, వాటిపై మంగళవారం ఉదయం లోపు నివేదికను పంపాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై ఈనెల 6న ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ రామసుందర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్ష కేంద్రానికి కేటాయించిన నోడల్ అధికారి సర్వీస్ కమిషన్ నిబంధనల పరిశీలించుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ నాగేశ్వరరావుతో పాటు జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



గ్రూపు-1 పరీక్షల నిర్వహణపై మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

చంద్రబాబు నాయుడును అరెస్టు చేయాలి: వైసిపి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

గుంటూరు జిల్లాలో జరిగిన ఉయ్యూరు ఫౌండేషన్ చంద్రన్న కానుకల పంపిణీలో తొక్కిసలాటలో ముగ్గురు మృతికి కారకుడైన చంద్రబాబు నాయుడుని వెంటనే అరెస్టు చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షుడు మేయర్ బివై.రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్‌ఖాన్ డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్ గాంధీ విగ్రహం సమీపంలో వైసిపి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. బివై .రామయ్య , హాఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ మొన్న నెల్లూరు జిల్లాలో నేడు గుంటూరు జిల్లాలో నిరుపేదల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న చంద్రబాబు నాయుడుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రచార పిచ్చితోనే టిడిపి అధినేత ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ఈ ఘటనపై బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. వైసిపి నగర అధ్యక్షురాలు సితర సత్యనారణమ్మ, నాయకులు సిహెచ్. మద్దయ్య, ఎన్.గోపాల్ రెడ్డి, బెల్లం మహేశ్వర్ రెడ్డి, ధనుంజయ ఆచారి, శివరాం, విక్రమసింహా రెడ్డి, షాషావలి, శ్రీనివాసరెడ్డి, బత్తుల లక్ష్మికాంతయ్య, తిరుపాలు, చిన్న, శ్రీను, యూనూస్, బంగారు రాజశేఖర్, సుచరిత తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ధర్నా

పాత కార్బైడ్ పరిశ్రమను ప్రారంభించాలి

సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగర శివారులోని ఉన్నపాతకర్బైడ్ పరిశ్రమను తిరిగి ప్రారంభించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్‌ను ఎండి అంజిబాబుతో పాటు నాయకులు భాస్కర్ రెడ్డి, లక్ష్మన్న ఆదిశేషన్నలు కలిసి వినతిపత్రం అందజేశారు. పాత కార్బైడ్ ఫ్యాక్టరీని విబిసిలి స్వాధీనం చేసుకున్న తర్వాత బాగా నడిచిందన్నారు. అప్పులు ఉన్నాయనే పేరుతో ఎన్.సి .ఎల్.టి కోర్టుఫ్యాక్టరీ నీ స్వాధీనం చేసుకుందని తెలిపారు .కోర్టు ద్వారా కామినిమేటాలిక్ ప్రైవేట్ లిమిటెడ్ స్వాధీనం చేసుకుందన్నారు. ఫ్యాక్టరీని నిర్వహించకుండా స్క్రాబ్‌గా మారుస్తున్నారన్నారు. పరిశ్రమను స్క్రాబ్ గా మార్చకుండా తిరిగి ప్రారంభించాలని కోరారు. కర్నూలు ,కల్లూరు మండలాల్లో 480 మంది కార్మికులు ఉన్నారన్నారు. పెండింగులో ఉన్న 24 నెలల వేతన బకాయిలు ,పిఎఫ్ బకాయిలు, ఇఎస్ఐ బకాయిలు చెల్లించాలన్నారు. ఆ తర్వాత కార్మికులకు చట్ట పరంగా రావలిసిన నష్ట పరిహారం చెల్లించిన తర్వాతనే స్క్రాబ్‌గా మార్చాలని కోరారు. పాత యాజమాన్యం ఫ్యాక్టరీ విషయమై సుప్రీం కోర్టుకు వెళ్లిందన్నారు. కోర్టు తీర్పు వచ్చేంత వరకు నిలువ రించాలని కోరారు. లేదంటే కార్మికుల కుటుంబాలతో కలిసి వచ్చి అడ్డు కుంటామన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని లేబర్ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.శివ, పి .సొలొమోను, కె .ప్రభాకరరెడ్డి హనుమన్న పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు సత్వరం పూర్తి : మేయర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్: నగరంలోని వార్డుల్లో అభివృద్ధి పనులు సత్వరం పూర్తి చేస్తున్నామని నగర మేయర్ బివై. రామయ్య స్పష్టం చేశారు. సోమవారం నగరంలోని కోడుమూరు నియేజకవర్గ వార్డుల్లో రూ.1.88 కోట్ల అభివృద్ధి పనులకు మేయర్, ఎంపి సంజీవ్ కుమార్, ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్‌లు శంకుస్థాపన చేశారు. 38వ వార్డులో రూ.49.50 లక్షలతో, 39వ వార్డులో రూ.49.50 లక్షలతో, 40వ వార్డులో రూ.89 లక్షలతో సిసి రోడ్డు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు.కార్పొరేటర్లు విక్రమసింహారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర హ్యాండ్ బాల్‌లో జిల్లాకు 3వ స్థానం

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్ : డిసెంబర్ 30వ తేదీ నుంచి జనవరి ఒకటి వరకు తెనాలిలో జరిగిన రాష్ట్ర స్థాయి శాప్ లీగ్ హ్యాండ్‌బాల్ పోటీల్లో కర్నూలు జిల్లా హ్యాండ్‌బాల్ టీం కు 3వ స్థానం సాధించిందని జిల్లా కార్యదర్శి రుద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా క్రీడా శాఖ సిఇఒ రమణ, చీఫ్ కోచ్ నటరాజ్ లు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా క్రీడకారులు మరిన్ని పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.



యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ సునీలమ్మ, ప్రిన్సిపల్ దిల్‌షాద్

యుటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గూడూరు: మండల పరిధిలోనే జూలకల్లు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దిల్‌షాద్, మండల ఎంఇఒ సునీలమ్మ యుటిఎఫ్ క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు ఎస్.మారెప్ప, జిల్లా యుటిఎఫ్ కౌన్సిలర్ హనుమంతు మాట్లాడుతూ యుటిఎఫ్ జిఒ పుస్తకాలు ఉపాధ్యాయులకే కాక ప్రతి ఉద్యోగులకు ఉపయోగపడుతుందన్నారు. ప్రతి మండలంలో యుటిఎఫ్ టీచర్లకు క్యాలెండర్‌ను ఆవిష్కరించామని, ప్రతి ఉద్యోగునికి ఏమైనా సమస్య వస్తే యుటిఎఫ్ సంఘం ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కేశన్న, కాంతారావు, మల్లయ్య, గీతా వాణి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు ఐడెంటిటి కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరాగాంధీ నగర్ సుందరయ్య సర్కిల్ ఆటో కార్మికులకు ఐడెంటిటి కార్డులను సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి.అంజిబాబు అందజేశారు. సోమవారం కరుణాకర్ అధ్యక్షతన కార్మిక కర్షక భవన్ కార్యక్రమం నిర్వమించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు, సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి. రాముడు. ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షుడు ఎస్.హుస్సేన్ వలి మాట్లాడుతూ అనేక సమస్యలను ఎదుర్కొని ఆటో స్టాండ్ ఏర్పాటు చేశామన్నారు. కర్నూలు నగరంలో సర్కిల్ ఆటో స్టాండ్ కార్మికులు ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు కు మంచి పేరు తెచ్చే విధంగా ప్రజలతో మహిళలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కార్మికులందరికీ ఐడెంటి కార్డులను పంపిణీ చేశారు. కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం .భాస్కర్, చిన్న వ్యాపారస్తుల సంఘం నగర కార్యదర్శి ఎస్. హుస్సేన్, మహమ్మద్ రఫీ, ఆటో స్టాండ్ కార్యదర్శి పి. కరుణాకర్, అధ్యక్షుడు జాంగిర్ బాష, మియాబాషా, సూరి, ఎల్లప్ప ,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



గుర్తింపు కార్డులను అందజేస్తున్న సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి.అంజిబాబు

ప్రజా సమస్యలపై కళాకారుల ఉద్యమం



కర్నూలు కెకెభవన్‌లో సబ్దర్ హాష్మికి నివాళ్లు అర్పిస్తున్న పిఎన్ఎం నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సమాజంలో పాలకుల అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రజలను ఆలోచింపచేసేలా పాటల ద్వారా నాటికల ద్వారా ముందుకు వెళ్తామని ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు ఎం.లోకేష్ తెలిపారు. సోమవారం కార్మికకర్షక భవనంలో వీధి నాటక పితామహుడు సబ్దర్‌హాష్మి 34వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యవర్గ సభ్యులు నోమేశ్వర్, బతుకమ్మ, ఆనంద్, లోకేష్ కళాకారులునుద్దేశించి మాట్లాడారు. ఆనాడు ఢిల్లీలో ప్రజలను చైతన్యపరిచేందుకు వీధి నాటకం ప్రదర్శన చేస్తుండగా సబ్దర్ హాష్మి కత్తులతో దారుణంగా చంపినట్లు గుర్తు చేశారు. ఒక కళాకారుడు మరణిస్తే వేలాది మంది కళాకారులు పుట్టినట్లు ఆయన వారసులుగా మేమందరం కళారూపాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ ఆటపాటల ద్వారా ఉత్తేజాన్ని కలిగిస్తామని అందుకు మా కళాకారులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు హసీనా, లక్ష్మి, సరిత, అనిత, ఆశన్న, వేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వర్‌రెడ్డి భవన్ హాష్మి వర్ధంతి సభ

పత్తికొండ: పత్తికొండ కె .ఈశ్వర్‌రెడ్డి భవన్‌లో సోమవారం ప్రజా కళాకారుడు హాష్మి 34వ వర్ధంతి సభను ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వర్ధంతి సభని ఉద్దేశించి సిపిఎం పత్తికొండ మండల కార్యదర్శి వి.రంగారెడ్డి మాట్లాడుతూ హాష్మి శ్రమజీవుల జీవితాలకు కళారూపం ఇచ్చి ఎనలేని సాంస్కృతిక సేవ చేసిన ప్రజా సాంస్కృతిక కళా యోధుడైన హాష్మి కార్మిక వర్గ చిరకాలం స్మరించుకుంటుందని తెలిపారు. జిందాపూర్‌లోని 1989 జనవరి 2న మరణించారన్నారు. హాష్మి 'అల్లాబోల్' నాటికను ప్రదర్శిస్తుండగా దుండగులు దాడి చేశారన్నారు. ఆయన మరణాంతరం ఆయన భార్య 'అల్లాబోల్ ' నాటికను ప్రదర్శించారన్నారు. సిఐటియు మండల కార్యదర్శి డి గోపాల్ ,సిపిఎం మండల కమిటీ సభ్యులు గంగన్న, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కాశన్న, న్యాయవాది కాశీ విశ్వనాథ్, మధుబాబు, తాజ్ మహమ్మద్, పి.నరసన్న, నాయకులు బుజులు, శిఖామణి, సూరి పాల్గొన్నారు.



పత్తికొండ ఈశ్వర్‌రెడ్డి భవన్‌లో సబ్దర్ హాష్మికి నివాళ్లు అర్పిస్తున్న పిఎన్ఎం నాయకులు



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ఆవుల చంద్రశేఖర్

పెన్షన్లను తొలగించే ఆలోచనలు తక్షణమే విరమించుకోవాలి

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

పెన్షన్లను తొలగించాలన్న ప్రభుత్వ ఆలోచనలు విరమించుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి అధ్యక్షత జరిగిన సభలో ఆవులశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుంటి చాకులు చూపించి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పెన్షన్లు తొలగించడం చాలా దుర్మార్గమైనటువంటి చర్య అన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఈ రాష్ట్రంలో ఉన్న తాతలకు ఎలాంటి షరతులు లేకుండా రూ.మూడువేల పెన్షన్లు ఇస్తానని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే రాష్ట్రంలో వృద్ధులను, వికలాంగులను, వితంతువులను దశలవారీగా 3000 పెన్షన్ ఇస్తానని మోసం చేశారన్నారు. వృద్ధాప్య, వికలాంగుల, వితంతు పెన్షన్ యధావిధిగా కొనసాగించకపోతే వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి అవ్వతాతలు తగిన బుద్ధి చెప్తారని జగన్మోహన్ రెడ్డి ని హెచ్చరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం తదితరులు మాట్లాడారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ మా అధికారుల తప్పిదాలు గాని లేకుంటే సచివాలయం అధికారులు వాలంటీర్ల తప్పిదాలుగాని ఉండి ఉంటే అలాంటివి మా దృష్టికి డీటెయిల్స్ తీసుకుని వస్తే వారికి తిరిగి పెన్షన్ ని కొనసాగిస్తామని సిపిఐ నాయకులకు హామీ ఇచ్చారు.



ఎస్‌టియు క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి- సి బెళగల్

మండలంలోనీ ఎస్‌టియు ఎంఇఒ కార్యాలయంలో 2023 క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. మండల కార్యదర్శి సాలన్న, అధ్యక్షులు ఈశ్వరప్ప ల సమక్షంలో సభ్యులు పాల్గొన్నారు. ఐక్యపోరాటాలతో ఉపాధ్యాయుల హక్కులను సాధించాకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి - ఆదోని

సమస్యలను అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ. డివిజన్‌లోని అధికారులందరూ స్పందనకు అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రజల అర్జీలను పరిష్కరించాలన్నారు. సాధ్యమైనంత వరకూ సోమవారం స్పందనలో వచ్చిన అర్జీలను శనివారంలోపు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎలోకి రాకూడదన్నారు. ప్రతి సోమవారం స్పందనలో వచ్చిన అర్జీలను ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పరిష్కరించాలి వంటి వివరాలను శనివారం సాయంత్రంలోపు నివేదిక ఉన్నతాధికారులకు పంపాలన్నారు. డిప్యూటీ డిఎంహెచ్ఒ సత్యవతి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ వేణు సూర్య, డిప్యూటీ తహశీల్దార్ రమాదేవి, ఎడిఎ గిరీష్ కుమార్, మున్సిపల్ మేనేజర్ విజయ్ భాస్కర్ రెడ్డి, ఆర్ఐ జయరాం రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ చేతన్ ప్రియ, సీనియర్ సహాయకులు రామయ్య పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్

శివారు ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

శివారు ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయినేజీ, తాగునీటి వసతి కల్పించి అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని దేవి నగర్, పర్వతాపురంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ వార్డుల్లో తాగునీటి వసతి, మురికి కాలువలు, వీధి దీపాలు, రోడ్లు తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నవరత్నాలు సక్రమంగా అందుతున్నాయా లేదా తెలుసుకొని అందని వారికి అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి పేదవారికీ సంక్షేమ పథకాలు అందించే దిశగా ప్రభుత్వం అడుగులేస్తోందని తెలిపారు. మూడున్నర సంవత్సరాల్లో నేరుగా ప్రజల వద్దకే పాలన అందించే దిశగా జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని చెప్పారు. వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, రాజేంద్రప్రసాద్, మహేష్, ప్రసాద్, కౌన్సిలర్ వరలక్ష్మి, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ మధుసూదన్, మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, స్టేట్ డైరెక్టర్ రేణుక, మంజుల, అహ్మద్ బాష, సలీం, బత్తి అమాన్, తాయన్న, శ్రీలక్ష్మి, చిన్న ఈరన్న, శ్రీనివాస రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఎఇ మదన్, డిఇలు సత్యనారాయణ, చంద్ర, దస్తగిరి, చిన్న బీరప్ప, తాయన్న, భవాని, రామకృష్ణ, బ్యాంకు మల్లి, బాబు, నరసింహులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : వైసిపి

ప్రజాశక్తి - కౌతాళం

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైసిపి మండల నాయకులు దేశాయి ప్రహ్లాదాచారి, కౌతాళం సర్పంచి పాల్ దినకరన్, వైస్ ఎంపిపి బుజ్జిస్వామి పేర్కొన్నారు. సోమవారం కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నిఆర్థిక ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులందరికీ పింఛన్లు ఇచ్చినట్లు తెలిపారు. ఈ నెల నుంచి రూ.2750 పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రభుత్వ ఆశయాలు నెరవేరుతాయని తెలిపారు. ఉప సర్పంచి తిక్కయ్య, మాజీ సర్పంచి అవతారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఛైర్మన్ వడ్డే రాముడు, మాజీ ఎంపిటిసి చౌదరి బసవరాజ్ పాల్గొన్నారు.



పింఛన్లను పంపిణీ చేస్తున్న నాయకులు

హాస్టల్‌లో సదుపాయాలు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆదోని

సంక్షేమ హాస్టల్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు భరత్, శ్రీనివాసులు కోరారు. సోమవారం యుటిఎఫ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలని కోరారు. వసతి గృహాలకు సొంత భవనాలు కేటాయించాలని తెలిపారు. ధరలకు అనుగుణంగా కాస్మోటిక్, మెస్ చార్జీలను పెంచాలని, వసతి గృహాల విద్యార్థులకు సన్నబియ్యం పంపిణీ చేయాలని కోరారు. ఒకే వార్డెన్ - ఒకే హాస్టల్‌కు కేటాయించాలని డిమాండ్ చేశారు. హాస్టల్‌లో ప్రతి నెలా వైద్య శిబిరం నిర్వహించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు, గౌస్, రవితేజ, వంశీ, తిమ్మప్ప, నరసింహ, మహేష్, రవీంద్ర పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి క్షమాపణ చెప్పాలి

- అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి -విఆర్ఎల సంఘం ధర్నా

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

విఆర్ఒ, విఆర్ఎలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి క్షమాపణ చెప్పాలని విఆర్ఎల సంఘం జిల్లా అధ్యక్షులు నంబి చినస్వామి డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. తహశీల్దార్ జయన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చినస్వామి, గుడికల్ నరసప్ప మాట్లాడారు. ఇటీవల ఎమ్మిగనూరులో రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అవగాహన రహితంగా మాట్లాడారని తెలిపారు. రెవెన్యూ శాఖలో విఆర్ఒలు, విఆర్ఎలు అవినీతికి చిహ్నంగా చెప్పడం తమ మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని చెప్పారు. ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. విఆర్ఎల సంఘం డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు, మండల అధ్యక్షులు నరసప్ప, రఘు, తిమ్మగురుడు, అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు, సోమప్ప, రామాంజనేయులు పాల్గొన్నారు. **చిప్పగిరి** తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం తహశీల్దార్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. తహశీల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ఈ వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయానికి పంపుతానని హామీఇచ్చారు. విఆర్ఒలు మల్లికార్జున, తిమ్మప్ప, విఆర్ఎల సంఘం అధ్యక్షులు చంద్రప్ప, భీమ లింగ, విఆర్ఒలు ఈరన్న, పెద్దన్న, కిష్టప్ప, రంగన్న, చంద్ర నాయక్, గ్రామ సేవకులు ఎల్లప్ప, హుస్సేని, ప్రమీల, పులికొండ పాల్గొన్నారు. **హొళగుంద**లో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు అధ్యక్షతన నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఆదోని డివిజన్ ఉపాధ్యక్షులు తలారి సిద్ధ లింగన్న, మండల ఉపాధ్యక్షులు మౌలాలి, తిక్కయ్య, మరి రప్ప, సిద్ధి లింగమ్మ, లక్ష్మీ, రాఘవేంద్ర, మహేష్ పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని తహశీల్దార్ కార్యాలయం వద్ద గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. విఆర్ఎల సంఘం మండల నాయకులు రంగన్న, నబి సాహెబ్, టి.రంగన్న, దస్తగిరి, చిన్న లక్ష్మన్న, రామాంజనేయులు, మోహన్, బడేసాబ్ పాల్గొన్నారు. **కౌతాళం** తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య మాట్లాడుతూ... రెవెన్యూ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి గ్రామ సేవకులు కీలకంగా పని చేస్తున్నారన్నారు. గ్రామ సేవకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ప్రహ్లాద, డివిజన్ అధ్యక్షులు నాగరాజు, మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్, మనోహర్ పాల్గొన్నారు. **నందవరం**లో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నాయకులు మాట్లాడారు. గ్రామ సేవకులు బజారి, కోదండ, మునిస్వామి, తిమోతి, మధు, ఈరన్న, రాజు, కేసరం లక్ష్మన్న, తిమ్మప్ప, వెంకట రాముడు, గురు శివరాజు, బేబీ, లింగన్న పాల్గొన్నారు. **హాలహర్వి** తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు మండల అధ్యక్షులు కృష్ణ ఆధ్వర్యంలో విఆర్ఒలు, విఆర్ఎలు ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ మల్లికార్జునకు వినతిపత్రం అందించారు. విఆర్ఒలు రాఘవేంద్రరావు, లింగప్ప, రామాంజనేయులు, విజయ్, తలారి సూరి, బసవరాజ్, తిమ్మప్ప, మెదహాళ్ దుర్గప్ప, చింతకుంట ఎర్రస్వామి, అంజి, గాది, మోహన్ పాల్గొన్నారు.



కౌతాళంలో ధర్నా నిర్వహిస్తున్న విఆర్ఎలు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నందవరం

నందవరంలోని టిడిపి మండల కార్యాలయంలో సోమవారం ప్రజాశక్తి క్యాలెండర్‌ను టిడిపి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజల పక్షాన నిలుస్తూ నిష్పక్షపాతంగా వార్తలు రాస్తున్న ఏకైక పత్రిక ప్రజాశక్తి అని కొనియాడారు. ప్రజా సమస్యలను అధికారులకు తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తోందని తెలిపారు. టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావీదు, టిడిపి మండల అధ్యక్షులు బాలరాజు, ఐ టిడిపి వీరేష్, టిడిపి మిట్టా సోమాపురం అధ్యక్షులు వీరేష్, టిడిపి పూలచింత కార్యదర్శి షరీఫ్, యువ నాయకులు పెద్దకొత్తిలి ఆదిశేషు, చిన్నకొత్తిలి ఉపాధ్యక్షులు పరశురాముడు, టైలర్స్ సంఘం మండల అధ్యక్షుడు వలీ, హోటల్ రఫిక్, విలేకరులు గోవిందు, రంగన్న పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని ప్రజాశక్తి కార్యాలయంలో ప్రజాశక్తి నూతన క్యాలెండర్లను మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎమ్మిగనూరు డివిజన్ ఇన్‌ఛార్జీ రంగయ్య, ఎమ్మిగనూరు విలేకరి దేవేంద్ర మూర్తి పాల్గొన్నారు.



ఎమ్మిగనూరులో...



నందవరంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మండలంలోని ఎర్రకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు 165 ట్యాబ్‌లను సోమవారం వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చదువుకు పేదరికం అడ్డుకాకూడదని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమ్మ ఒడి, వసతి, విద్యా, వసతి దీవెన తదితర పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదివే ప్రతి విద్యార్థికి బైజూస్ లెర్నింగ్ యాప్‌తో ట్యాబ్ ద్వారా డిజిటల్ విద్య అభ్యసించేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న జగన్‌మోహన్ రెడ్డి

ఆలూరు : ఎపి మోడల్ స్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ప్రిన్సిపల్ వీరేష్, ఎస్ఎంసి మెంబర్ హనుమయ్య ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ట్యాబ్‌లకు ప్రముఖ బైజుస్ సంస్థ అనుబంధంగా పని చేస్తుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



ఆలూరులో...

మంత్రి రోజా అర్థం లేని వ్యాఖ్యలు మానుకో... : టిడిపి

ప్రజాశక్తి - ఆదోనిరూరల్

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న సభలకు వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేకనే మంత్రి రోజా చౌకబారు విమర్శలు చేస్తున్నారని, ఇలాంటివి మానుకోవాలని టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ సూరం భాస్కర్ రెడ్డి తెలిపారు. సోమవారం నియోజకవర్గంలోని అలసంద గుత్తి గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. టిడిపి నాయకులు రామాంజనేయులు, అంజి, నాగరాజు, శంకర్, నర్సప్ప, రాజశేఖర్, రాజమ్మ, బీసక్కగారి శంకర్, చిన్న సోమన్న, పెద్ద సోమన్న, ముస్లిం నాయకులు ఫకూర్, రంగస్వామి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, బసాపురం రామస్వామి, వడ్డేమాన్ గోపాల్ మాట్లాడారు. పోలీసులు ముందుగానే వచ్చి సభా స్థలాన్ని పరిశీలించారని, అన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఈ దుర్ఘటన ఎలా జరిగిందని ప్రశ్నించారు. అనంతరం మదిరే భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప మాట్లాడారు. చంద్రబాబు సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకపోతున్నారని, ఇదంతా వైసిపి స్లీపర్ సెల్స్ చేస్తున్న కుట్రలని తెలిపారు. చంద్రబాబు తన ప్రసంగం ముగించుకుని అక్కడ నుంచి వెళ్లిన తర్వాత ఈ ఘటన జరిగిందన్నది మంత్రులు గమనించాలని చెప్పారు. ఆదివారం గుంటూరు సభలో అధికార పార్టీ స్లీపర్ సెల్స్ ఉన్నారనే అనుమానం ఉందన్నారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే గుంటూరు ఘటనపై సిబిఐతో విచారించాలని డిమాండ్ చేశారు. టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, మైనార్టీ సీనియర్ నాయకులు సౌదీ రావుఫ్, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, బిటి.శ్రీనివాస్, ఎమ్‌డి.హుస్సేన్, నారాయణపురం షేక్షావలీ, సాధిక్‌వలీ, ఉనూర్ మల్లేష్, మాజీ సర్పంచి కారుమంచప్ప, శ్రీనివాసులు, రామకృష్ణ, రమేష్, మాజీ సర్పంచి జి.గోవిందు, ఉన్నారు.



'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహిస్తున్న టిడిపి నాయకులు



కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న బీవీ

నరసన్న కుటుంబానికి చెక్కు అందజేత

- ఎవరికి కష్టమొచ్చినా టిడిపి అండగా ఉంటుంది
-మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

గత నవంబర్ 17న టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు పర్యటన సందర్భంగా డ్రమ్స్ కొడుతూ గుండెపోటుతో మృతి చెందిన నరసన్న కుటుంబానికి టిడిపి రాష్ట్ర కమిటీ చేయూతనిచ్చింది. సోమవారం స్థానిక బీవీ నివాసంలో నరసన్న భార్య బొజ్జ రంగమ్మకు రూ.5 లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలకు ఎలాంటి కష్టనష్టాలు వచ్చినా టిడిపి ఆదుకుంటుందని తెలిపారు. డ్రమ్స్ కొడుతూ మృతి చెందిన నరసన్న కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. టిడిపి నాయకులు సుందర్ రాజు, కొండయ్య చౌదరి, దయాసాగర్, రామదాసు గౌడ్, రంగస్వామి గౌడ్, రామకృష్ణ నాయుడు, నజీర్ అహ్మద్, హుస్సేన్ పీరా, మాచాపురం కాసీంవలీ, దామా నరసింహులు, కటారి రాజేంద్ర, కలీముల్లా, భాస్కర్, బోయ రంగన్న, నాగేష్, వడ్డే కృష్ణ, శంకర్ గౌడ్, అంజి, సలీం, రంజిత్ పాల్గొన్నారు.

నారాయణను కలిసిన ఎనర్జిస్ సిబ్బంది



కేక్ కట్ చేస్తున్న గుమ్మనూరు నారాయణ దంపతులు

ప్రజాశక్తి - చిప్పగిరి

వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణను కలిసి ఎనర్జిస్ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం గుమ్మనూరు నారాయణ దంపతులను ఎపిఒ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బంది కలిసి స్వగ్రామం గుమ్మనూరు గ్రామానికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పూలమాల, శాలువా వేసి సన్మానించి, కేక్ కట్ చేయించారు.

ప్రత్యేక పూజలో కన్వీనర్ : ముక్కోటి ఏకాదశీ సందరభంగా గుంతకల్లు పట్టణంలో ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేయించారు.

ఎంపిడిఒ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి- దేవనకొండ

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మీదేవి భర్త, కెడిసిసి మాజీ డైరెక్టర్ లుమాంబకు వైసిపి నాయకులు పల్లెదొడ్డి చంద్రన్న, వెలమకూరు రామచంద్ర, సింగాపురం విద్యా కమిటీ ఛైర్మన్ రంగన్న శాలువా, పూలమాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిడిఒ గౌరీ దేవి శుభాకాంక్షలు తెలిపారు.



అమర్‌నాథ్ రెడ్డిని కలిసిన జడ్‌పిటిసి

ప్రజాశక్తి - చిప్పగిరి

కర్నూలు, నంద్యాల జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే, కడప జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్ రెడ్డిని సోమవారం చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆలూరు అభివృద్ధిపై, సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్తానని అమర్‌నాథ్ రెడ్డి హామీ ఇచ్చారు. మాజీ కన్వీనర్ ఓబులేసు, నాగప్ప, లోకనాథ్ పాల్గొన్నారు.

ఎపిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- కోసిగి రూరల్

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్) డైరీ, క్యాలెండర్‌ను సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ రుద్ర గౌడ్, ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు గురుస్వామి, మండల గౌరవాధ్యక్షులు ఖలీల్ అహ్మద్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ఎపిటిఎఫ్ మండల అధ్యక్షులు భీమారెడ్డి, రాముడు, రామకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, తిక్కయ్య, ముచ్చిగిరి నరసింహులు, శ్రీనివాసులు, నరసయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్ఐకి ఉత్తమ సేవ అవార్డు

ప్రజాశక్తి - హాలహర్వి

2022వ సంవత్సరంలో పోలీసు శాఖలో ఉత్తమ సేవలు అందించిన హాలహర్వి ఎస్ఐ విజయ్ కుమార్ ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. కర్నూలు నగరంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ కోటేశ్వరరావు, ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. చోరీ కేసులను ఛేదించడం, రికవరీ చేయడంలో ఆయన ప్రతిభ చూపినందుకు పురస్కారానికి ఎంపికైనట్లు తెలిపారు. క్రైమ్ ప్రాపర్టీ రికవరీలో ప్రతిభ చూపిన ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైన ఎస్ఐ విజయ్ కుమార్‌కు ఎస్పీ రివార్డు అందజేశారు. ఎస్ఐని పలువురు అధికారులు సోమవారం అభినందించారు.

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం

యువకుని సైకిల్ యాత్ర అభినందనీయం

- పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు
- మంత్రాలయానికి చేరిన సైకిల్ యాత్రకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం గుర్రం చైతన్య చేపట్టిన సైకిల్ యాత్ర అభినందనీయమని పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి నెల్లూరుకు చెందిన ఆర్యవైశ్య యువకుడు గుర్రం చైతన్య గత డిసెంబర్‌లో ప్రారంభించిన సైకిల్ యాత్ర ఆదివారం రాత్రి మంత్రాలయం చేరుకుంది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నారాయణ శెట్టి, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులతో కలిసి ఘన స్వాగతం పలికారు. సోమవారం గ్రామ దేవత మంచాలమ్మను, శ్రీరాఘవేంద్ర స్వామిని, వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుర్రం చైతన్యను పీఠాధిపతులు శ్రీసుభుధేంద్రతీర్థులు అభినందించారు. అంతకుముందు ఆర్యవైశ్య వసతి గృహం వద్ద సర్పంచి తెల్లబండ్ల భీమయ్య చైతన్యను అభినందించారు. కర్ణాటక, మహారాష్ట్రతో పాటు 26 రాష్ట్రాల్లో 5 వేల కిలోమీటర్ల మేర దాదాపు ఏడాదిన్నరకు పైగా ఈ యాత్ర కొనసాగుతున్నట్లు చైతన్య తెలిపారు. అనంతరం మాధవరం రహదారిలోని కొండాపురం ఆంజినేయ స్వామి గుడి వరకు ర్యాలీ నిర్వహించి వీడ్కోలు పలికారు. ఆర్యవైశ్యులు బద్రినాథ్ శెట్టి, దామోదర్ గుప్తా, ప్రహ్లాద, రమేష్, లక్ష్మయ్య, కందుకూరు బసవరాజు, నారాయణ పాల్గొన్నారు.



చైతన్యను అభినందిస్తున్న ఆర్యవైశ్యులు

ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా సైకిల్ యాత్ర

ప్రజాశక్తి - ఆదోని

ప్లాస్టిక్ వాడకం వద్దు, పర్యావరణం ముద్దు అంటూ నిర్వహించిన సైకిల్ యాత్ర సోమవారం ఆదోనికి చేరుకుంది. ఆదోని ఆర్యవైశ్య సంఘం నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సైకిల్ యాత్ర నిర్వహించిన గుర్రం చైతన్య మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని కోరుతూ గత నెల 23న నెల్లూరులో సైకిల్ యాత్ర ప్రారంభించామన్నారు. రోడ్డు వెంట మొక్కలు పెంచాలని, పర్యావరణాన్ని కాపాడాలని నినాదించారు. సైకిల్ యాత్రకు ఆదోని ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎమ్మిగనూరు రోడ్డులో ఘన స్వాగతం పలికారు. ఆదోని ఆర్యవైశ్య సంఘం నాయకులు విట్టా రమేష్, విటి.ప్రకాష్, అయ్యప్ప ప్రసాద్, మనోహరయ్య, వేణుగోపాల్, మిరియాల ప్రసాద్ ఉన్నారు.



స్వాగతం పలుకుతున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

ఘనంగా వహాబ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణానికి చెందిన ప్రిన్స్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు ప్రిన్స్ వహాబ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం మున్సిపల్ వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, స్నేహ ఫౌండేషన్ సభ్యులు సైఫుల్లా, సోహైల్, బాసిత్, రవిలు కలిసి వహాబ్‌ను సన్మానించారు. ప్రజా ప్రతినిధులు రంగస్వామి గౌడ్, వాల్మీకి రామకృష్ణ, దయసాగర్, ప్రభాకర్, సేవా సమితి నాయకులు, మిత్రులు వెంకటేష్, రెహ్మాన్, మూర్తి, స్వరూప్, జమీర్, కరుణాకర్ రెడ్డి, హనీఫ్, శ్రీనివాసులు, ఓంకార్, ఖాజా, ఈరన్న, బువ్వా నరసింహులు, కోసిగి చిన్ని కృష్ణుడు, సంజీవ్ రాజు, తారక్‌లు, హీరో సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ ఫ్యాన్స్ నాయకులు ఎంఎస్.వాసు, మధులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వహాబ్ మాట్లాడుతూ... తన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.



కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

ఆటల పోటీలతో మానసికోల్లాసం

ఆలూరు : ఆటల పోటీలతో మానసికోల్లాసం పెంపొందుతుందని సిఎస్ఐ చర్చి పాస్టర్ సత్యానందం తెలిపారు. సోమవారం మండలంలోని మొలగవల్లి కొట్టాలలో నూతన సంవత్సరం సందర్భంగా యోహాను, సురేష్, చంద్ర మహేష్ ఆధ్వర్యంలో సిఎస్ఐ చర్చి ఆవరణలో ఆటల పోటీలు నిర్వహించారు. ఆటలపోటీల్లో గెలుపొందిన వారికి ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు కోటమాలిగే ఆనంద్ బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక పాస్టర్ భాస్కర్, సంఘ పెద్దలు దేవపుత్ర, రంగస్వామి, రాయప్ప, ఆశీర్వాదం, మల్లేష్, దాసప్ప,రాజు, ధర్మన్న, కుమార్, పత్తికొండ ప్రసాద్, ఆర్.భాస్కర్ రాజు, సురేష్, ప్రతాప్, లాజూర్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి

ఆదోని : చదువులో రాణించాలంటే విద్యార్థులు పోటీతత్వం పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయులు టి.రత్నం తెలిపారు. సోమవారం పట్టణంలోని వైఎంకె పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో ట్యాబ్‌లు అందజేశారు. విద్యార్థులు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్ఎం.ప్రతాప్, సూర్య, కె.శాంతమ్మ పాల్గొన్నారు.

జనార్ధన వైభవం...వైకుంఠం ముఖద్వార దర్శనం

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరిలో ప్రతేడాది ముక్కోటి ఏకాదశీ రోజు వైకుంఠం ద్వారా స్వామివారిని దర్శించుకుంటారు. సోమవారం ఏకాదశీ సందర్భంగా శ్రీజనార్ధన స్వామి దేవాలయంలో అర్చకులు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచి మూలింటి రాధమ్మ, కెడిసిసి జిల్లా డైరెక్టర్ రాఘవేంద్ర, సింగిల్ విండో ఛైర్మన్ గోవర్ధన, జడ్‌పిటిసి దొరబాబు, దత్తా రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఉత్తర ద్వారాన్ని దర్శించుకోవడానికి భక్తులు పెద్దఎత్తున పోటెత్తారు. గ్రామ పెద్దలు ప్రకాష్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మన్న, కిష్టప్ప పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** పట్టణంలోని తిరుమల నగర్‌లో వెలసిన శ్రీవెంకటేశ్వర స్వామి వారికి టిడిపి ఆదోని మాజీ ఇన్‌ఛార్జీ, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ మాజీ సభ్యులు గుడిసె కృష్ణమ్మ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు రాముడు తెలిపారు. సోమవారం తెల్లవారుజామున అలివేలు మంగమ్మ, పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఆలయ అర్చకులు రమణాచార్యులు ఆధ్వర్యంలో అభిషేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీరాములు, గోపాల్, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, రఘు, అనిల్, టిడిపి నాయకులు హుస్సేన్ పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలోని శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో భక్తుల కోలాహలంగా మారింది. దేవాలయం ఉత్తర ముఖద్వారం నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పుణ్యక్షేత్రానికి వచ్చిన భక్తులు తుంగభద్రలో స్నానాలు ఆచరించి స్వామి వారికి పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా దేవాలయ కమిటీ ఛైర్మన్ నాగరాజు గౌడ్, దేవాలయ సిబ్బంది సౌకర్యాలను కల్పించారు.

వైకుంఠ ద్వారం ప్రారంభించిన పీఠాధిపతులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి కొలువైన మంత్రాలయంలోని పాత ఊరులో వెలసిన వెంకటేశ్వరుని ఆలయంలో ఏర్పాటు చేసిన వైకుంఠ ద్వారాన్ని పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ప్రారంభించారు. సోమవారం వైకుంఠ ఏకాదశీ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేతుడైన వెంకటేశ్వరుని సన్నిధిని ప్రత్యేక పుష్పహారాలతో అలంకరించారు. శ్రీమఠం ఆధ్వర్యంలో అలంకరించిన వైకుంఠ ద్వారాన్ని పీఠాధిపతులు ప్రారంభించారు. అనంతరం రథోత్సవంపై ఉత్సవ మూర్తులను ఉంచి మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగించారు.



ఆస్పరిలో స్వామివారిని దర్శించుకుంటున్న సర్పంచి రాధమ్మ



ఆదోనిలో పూజలు నిర్వహిస్తున్న కృష్ణమ్మ



పూజలు నిర్వహిస్తున్న శ్రీసుభుదేంద్రతీర్థులు



బహిరంగ సభలో అభివాదం చేస్తున్న కేరళ మంత్రి రాజీవ్, సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్, జాతీయ, రాష్ట్ర నాయకులు



కార్మిక, ఉద్యోగ మహా ప్రదర్శన

ప్రమాదంలో లౌకికతత్వం

- హిందూత్వ ఎజెండాతో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ఉన్మాద చర్యలు
- హిందినీ బలవంతంగా రుద్దాలని చూడడం దారుణం
- కేరళలో నాణ్యమైన విద్య, ఆరోగ్యం
- సిఐటియు బహిరంగ సభలో కేరళ మంత్రి పి.రాజీవ్

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి

దేశంలో అనేక భాషలు, రకరకాల ఆహారపు అలవాట్లు, అనేక విధాలుగా వస్త్రధారణ పద్ధతులు ఉన్నప్పటికీ అంతా కలిసిమెలిసి జీవిస్తుండడం ఒక ప్రత్యేకతగా ఉందని, అలాంటి లౌకికతత్వానికి బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ రూపంలో ప్రమాదం ఏర్పడుతుందని కేరళ న్యాయ, పరిశ్రమల శాఖ మంత్రి పి.రాజీవ్ తెలిపారు. సిఐటియు 16వ రాష్ట్ర మహాసభ సందర్భంగా సోమవారం సాయంత్రం భీమవరంలోని కేశవరావు హైస్కూల్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ జరిగింది. తొలుత పాత బస్టాండ్ నుంచి జువ్వలపాలెం రోడ్డు, నటరాజ్ థియేటర్, వెంకటేశ్వరస్వామి గుడి, ఉండి రోడ్డు గుండా బొంబే స్వీట్స్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, ప్రకాశం చౌక్, పోలీసు బొమ్మ సెంటర్, అన్నపూర్ణ థియేటర్ మీదుగా కొత్త బస్టాండ్ వరకూ వేలాది మంది కార్మికులతో మహాప్రదర్శన సాగింది. ఈ ప్రదర్శనలో జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు, వేలాది కార్మికులు పాల్గొన్నారు. సుభాని, సూర్యనారాయణ స్మారక ప్రాంగణం (కేశవరావు గ్రౌండ్)లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు అధ్యక్షత వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథి పి.రాజీవ్ మాట్లాడుతూ బానిసలుగా ఉంటామని బ్రిటీష్ వాళ్ల కాళ్లు పట్టుకుని బతిమాలినోళ్లు, స్వాతంత్ర్య పోరాటంతో సంబంధం లేనోళ్లు నేడు దేశాన్ని పాలిస్తున్నారన్నారు. 1925లో ఏర్పడిన ఆర్‌ఎస్‌ఎస్... ప్రజాస్వామిక, లౌకిక దేశంగా ఉన్న భారత్‌ను హిందూ దేశంగా మార్చాలని చూస్తోందన్నారు. ఇది దేశానికి అత్యంత ప్రమాదమన్నారు. ప్రధాని సైతం హిందూ దేశంగా చెబుతారని, అయితే రాజ్యాంగ కమిటీలో దీనిపై అప్పట్లో చర్చ జరిగిందని, చర్చల తర్వాత భారతదేశంగా రాజ్యాంగ సభ నిర్ణయించిందని గుర్తు చేశారు. అనేక భాషలు, మతాలు ఉండడంతో రాజ్యాంగంలో మనం అనే సంబోధన ఉండాలని నిర్ణయించారన్నారు. రాజ్యాంగంలో జాతీయ భాషగా హిందీ అని ఎక్కడా పేర్కొనలేదని తెలిపారు. దేశంలో అనేక భాషలను జనం మాట్లాడడంతో 22 భాషలు అధికారిక భాషలుగా ఉన్నాయన్నారు. ప్రాంతీయ భాషలు అని ఎక్కడా లేదని తెలిపారు. హిందీని బలవంతంగా రుద్దేందుకు చూస్తున్నారన్నారు. రాజ్యాంగంలోని క్రిమినల్ సివిల్ కోడ్‌ను సవరించి హిందూ, ముస్లిములకు ఒకే చట్టం అమలుకు పూనుకున్నారని విమర్శించారు. పౌరసత్వం మతాల ఆధారంగా లేదని, పాకిస్తాన్, బర్మా వంటి దేశాల నుంచి వస్తున్న వారికి పౌరసత్వం ఇవ్వకపోవడం రాజ్యాంగానికి తూట్లు పొడవడమేనని తెలిపారు. ఉదారవాద విధానాలు తెచ్చి దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు.

కేరళ మోడల్ ఇదే..

కేరళలో దఫదఫాలుగా వామపక్ష ప్రభుత్వాన్ని అక్కడి ప్రజలు గెలిపించారని, 2021లో మాత్రం చరిత్ర తిరగరాశారని పి.రాజీవ్ పేర్కొన్నారు. భూపంపిణీ, నాణ్యమైన ఆరోగ్యం, విద్య వంటి విధానాలు కేరళలో అమలు చేశామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో స్కూళ్ల ఏర్పాటుతో పది లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైద్యం ఖరీదైందని తెలిపారు. కేరళలో గ్రామస్థాయిలో మెరుగైన వైద్యం అందించడమే కాకుండా ప్రభుత్వ ఆస్పత్రిలో గుండెమార్పిడి, వైద్యకళాశాలల్లో అవయవ మార్పిడులు జరుగుతున్నాయన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో వైద్యం అందుతోందని తెలిపారు. శిశు మరణాల్లో అమెరికాతో సమానంగా ఉందన్నారు. ఇది కేరళ మోడల్ అని వివరించారు. ఇతర రంగాల్లోనూ కేరళ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. 42 ప్రభుత్వ పరిశ్రమల్లో 22 లాభాల్లో ఉన్నాయన్నారు. మూసివేస్తానన్న కేంద్ర సంస్థలను సైతం రాష్ట్ర ప్రభుత్వమే తీసుకుంటోందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూమి కొరత ఉందని, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కేరళలో ప్రతి ఏడాదీ ఒక ప్రణాళిక ప్రకటించి అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ మాట్లాడుతూ ప్రయివేటీకరణ పేరుతో కేంద్రం ప్రభుత్వ సంస్థలను అమ్మేస్తోందన్నారు. నిరుద్యోగం 8.3 శాతానికి పెరిగిందని తెలిపారు. పన్నుల పెంపుతో ఈ ఏడాది జిఎస్‌టి రూ.1.5 లక్షల కోట్లు వచ్చిందన్నారు. అయినా, పేదలపై భారాలు మోపుతున్నారన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్, ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జి, గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, బేబిరాణి తదితర నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఉపాధ్యక్షులు సాయిబాబు, నాయకులు మంతెన సీతారాం, ఆర్.లక్ష్మయ్య, వి.ఉమామహేశ్వరరావు, కె.రాజారామ్మోహన్‌రాయ్, డిఎన్‌విడి.ప్రసాద్, జెఎన్‌వి.గోపాలన్, బి.బలరాం, ఆర్.లింగరాజు, బి.వాసుదేవరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.


సిఐటియు పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంఎల్‌ఎ ఆర్.సత్యనారాయణరాజు (ఆర్‌ఎస్)


తుగ్గలి సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరాములు

మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తుగ్గలి

ఈనెల 7న వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోడుమూరులో జరిగే 12వ మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, రంగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగుచున్న మహాసభలకు మండలంలోని వ్యవసాయ కార్మికులందరూ హాజరుకావాలని కోరారు. ఈ సభలకు అఖిల భారత నాయకులు, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారన్నారు. మండలంలో ఉన్న ప్రతి కార్మికుడు మహాసభకు హాజరుకావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, చిట్టెన్న, భాస్కర్, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి : టిడిపి

ప్రజాశక్తి తుగ్గలి

రాష్ట్రంలో పరిపాలిస్తున్న వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు అన్నారు. సోమవారం మండలం పరిధిలోని కడమకుంట్ల గ్రామపంచాయతీ హుస్సేనాపురం గ్రామంలో ఇదేమి కర్మ కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బత్తిన వెంకట రాముడు మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన కొనసాగిస్తున్నారన్నారు. దానికి త్వరలోనే ప్రజలు చరమగీతం పాడే రోజులు అతి తొందర్లోనే ఉన్నాయన్నారు. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన ఘనత జగన్‌కేదక్కిందని ఎద్దేవా చేశారు. ఇలాగే కొనసాగితే రాష్ట్రం ఆర్థికంగా నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాలునాయుడు, మాజీ సర్పంచి పకీరప్ప, బొజ్జులు, బొగ్గుల సుధాకర్, శంకరయ్య, ఎర్ర లింగన్న, తులసి నాయక్, ఏకాంత శ్రీరాములు, ఖలీల్, హాజీ తదితరులు పాల్గొన్నారు.




పెన్షన్ పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

పెన్షన్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్

ప్రజాశక్తి-డోన్

వైఎస్ఆర్ పెన్షన్ కానుక అవ్వతాతలకు, వికలాంగులు, తదితర పెన్షన్ దారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల ఒకటో తారీఖున అందజేస్తుందని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. సోమవారం డోన్ పట్టణంలోని 7వ సచివాలయంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక వారోత్సవాలలో భాగంగా లబ్ధిదారులకు రూ.2750 పెన్షన్‌ను మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అందజేశారు. 140 కొత్తపెన్షన్ దారులకు కూడా అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు హరికిషన్, జాకీర్ హుస్సేన్, మున్సిపల్ కౌన్సిలర్లు బుర్రు రమాదేవి, మహేశ్వర్ రెడ్డి , వార్డు ఇన్చార్జులు, శ్రీధర్ నాయుడు జనార్ధన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయాలి : టిడిపి

-ధర్మవరం గౌతమ్ రెడ్డి

ప్రజాశక్తి-డోన్


కొబ్బరికాయలు కొడుతున్న ధర్మవరం గౌతమ్ రెడ్డి

నారా లోకేష్ బాబు యువ పాదయాత్ర జయప్రదం కావాలని వైకుంఠ ఏకాదశి సందర్భంగా డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత హక్కులు, సమస్యల పై పోరాటం చేసేందుకు జాతీయ తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్ర (యువగళం కార్యక్రమం) జయప్రదంగా జరగాలని, రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా ధర్మవరం సుబ్బారెడ్డి గెలుపొందాలని డోన్ పట్టణంలోని వేంకటేశ్వర స్వామి గుడిలో 101 టెంకాయలను కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ధర్మవరం గౌతమ్ రెడ్డి గారు మాట్లాడుతూ... యువతకు అండగా నిలబడాలన్నా ఉద్దేశ్యంతో యువత హక్కులు, సమస్యల పై పోరాటం చేసేందుకు లోకేష్‌బాబు యువగళం కార్యక్రమం చేపట్టినున్నారు. జనవరి 27నుండి పాదయాత్ర కుప్పం నుండి ప్రారంభమై 400 రోజులు 4000 కిలోమీటర్ల మేర పాదయాత్ర జయప్రదం అవ్వాలని అన్నారు. నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ మండలం టిడిపి తెలుగు యువత అధ్యక్షులు కోనేటి కాశీ విశ్వనాథ్, డోన్ పట్టణ టిడిపి తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కేబుల్ కిరణ్, డోన్ మండలం టిడిపి బిసి సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కెవి.సుబ్బారెడ్డి

క్రమశిక్షణతో విద్యనభ్యశించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

డాక్టర్ కెవి.సుబ్బారెడ్డి ఫార్మసీ కళాశాలలో సోమవారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. లయన్ డాక్టర్ కె వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని 90శాతం అటెండెన్స్ కల్గి ఉండాలని, కష్టపడి చదవాలని ,తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని నూతన విద్యార్థులకు సూచించారు. ర్యాగింగ్ లేని కళాశాల అది మన కళాశాల అని అన్నారు. కళాశాల కరెస్పాండెంట్ ఎస్.విజయ లక్ష్మమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడితే విజయం చేరుకోలేమని అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ కష్టపడి కాలాన్ని వృధా చేసుకోకుండా చదవాలన్నారు.కళాశాల ప్రిన్సిపల్ బివి. రమణ, టెక్నాలజీ ప్రిన్సిపల్ జె.కన్నాకుమార్, ప్రొఫెసర్స్ చంద్రశేఖర్, గోపాలకృష్ణ , విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లాకు8456 కొత్త పెన్షన్‌లు మంజూరు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో జనవరి నెలలో 243354 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ. 67.61కోట్లు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు వెల్లడించారు. జిల్లాకు కొత్తగా 8456 కొత్త పెన్షన్లు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. సోమవారం వైఎస్ఆర్ పెన్షన్ కానుక క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి గారితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో 85 శాతం పింఛన్ల పంపిణీ కూడా చేశారన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందని వారికి మరో అవకాశం కల్పించి ఏటా రెండు సార్లు ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు అందచేస్తోందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఒ నాగేశ్వర రావు, డిఆర్‌డిఎ పిడి వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

క్లస్టర్ వర్సిటీలో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలో పిజి స్పాట్ అడ్మిషన్లు మంగళవారం నిర్వహిస్తున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ డి.శ్రీనివాసులు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్సిటీ పరిధిలోని సిల్వర్ జూబ్లీ కళాశాల ,కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల, ప్రభుత్వ పురుషుల కళాశాలలో పరిధిలో ఖాళీగా ఉన్న ఆయా కోర్సులలో పిజి స్పాట్ అడ్మిషన్లను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అర్హత సాధించిన విద్యార్థులు ఒరిజినల్ , జిరాక్స్ సర్టిఫికెట్లతో కళాశాలలో పిజి స్పాట్ అడ్మిషన్లు చేరవచ్చని పేర్కొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : ఎఐఎస్ఎఫ్



ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్: జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం సంక్షేమ భవన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి సోమన్న, శ్రీరాములు గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న వార్డెన్, వంట మనిషి, అటెండర్, వాచ్ మెన్ పోస్టులను భర్తీ చేయాలని, 2018లో నుంచి మెస్‌చార్జీలు ఇంతవరకు పెంచలేదని, పెరిగిన ధరలతో సమానంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచా లని, గత ఆరు నెలలుగా పెండింగులో ఉన్న మెస్, కాస్మొటిక్ చార్జీలు చెల్లించాలన్నారు. ఆ బిల్లులు రాక అనేక మంది వార్డెన్లు బయట అప్పులు చేసి సంక్షేమ వసతి గృహాలు నడుపు తున్నారని, తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా మన రాష్ట్రంలో కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో చాలా మంది వసతిగృహ వార్డెన్లు ఒక్కొక్కరు రెండు నుంచి మూడు హాస్టళ్లను ఇంచార్జ్ లుగా ఉంటూ ఏ ఒక్క హాస్టల్ ను సరిగా పట్టించుకోవడం లేదన్నారు. ఎక్కడైతే స్థానికంగా ఉంటారో అక్కడే వార్డెన్లు బాధ్యతలు నిర్వహించాలని, అలా ఎవరు చేయడం లేదన్నారు. జిల్లా అధికారులు కూడా హాస్టళ్ల విద్యార్థుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా ఉన్నారని కేవలం జిల్లా కార్యాలయాలకు పరిమితం కావడంతో వార్డెన్లది ఆడిందే ఆట గా తయార య్యారని విమర్శించారు. నాడు నేడు ద్వారా జిల్లాలో ఉన్న హాస్టళ్లకు మరమ్మతులు చేపట్టి అన్ని వసతులు కల్పించా లని, అద్దె భవనంలో కొనసాగుతున్న భవనాల స్థానంలో సొంత భవనాలను నిర్మించాలని, కళాశాల హాస్టల్ విద్యార్థులకు కూడా కాస్మొటిక్ చార్జీలు చెల్లించాలని, విద్యార్థులకు నోటుపుస్తకాలు, ట్రంక్‌పెట్టెలు, యూనిఫామ్ సకాలంలో అందించాలని,విద్యార్థులకు ప్రతి వారానికి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరంసమస్యలతో కూడినవినతి పత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ సురేఖకు అందజేశారు.

శ్రీనివాసులు కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

విద్యుత్ ఘాతంతోమృతి చెందిన పెయింటర్ శ్రీనివాసులు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పెయింటర్స్ యూనియన్ కార్యదర్శి మాబాష డిమాండ్ చేశారు. సోమవారం ఫారూఖ్ నగర్ లో పెయింటిగ్ పనులు చేస్తూ విద్యుత్ ప్రమాదానికి గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనివాసులును యూనియన్ నాయకులు కార్యకర్తలు పరామర్శించారు. ఆయనకు భార్య ఒక కూతురు ఊన్నారు. పెయింటింగ్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. పెయింటర్ యూనియన్ తరుపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదశస్తు చనిపోయిన ఇతని కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నరేంద్ర, రాజశేఖర్ రాజు ఎస్. నాగరాజు, యేసన్న జాఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు



ప్రజల సమస్యలు పరిష్కారానికే స్పందన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



కర్నూలు నగరంలోని ప్రజల సమస్యలు పరిష్కరించడానికి స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కమిషనర్ ఎ. భార్గవ్ తేజ అన్నారు. సోమవారం కర్నూలు మున్సిపల్ హాల్ నందు స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనరు భార్గవ తేజ అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అందులో ప్రధానంగాసోమిశెట్టి నగర్ నివాసితులైన వీరన్న ,ఇతరులు, తమ వీధిలో సరియైన మురుగునీటి వ్యవస్థ లేనందున, అది పొంగి, దుర్వాసన కలిగించడమే కాకుండా, దోమల బెడద తీవ్రమవుతుందన్నారు. వీలైనంత త్వరగా దీనికి శాశ్వత పరిష్కారం చూపించాలని కమిషనర్‌ను కోరారు. రహమత్‌నగర్ నివాసితులైన శ్రీరాములు ఇతరులు, తమ కాలనీలో సరైన రోడ్లు , మురుగు నీటి వ్యవస్థ లేదని, దాని వలన పందుల బెడద ఎక్కువగా ఉన్నదని, ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అభ్యర్థించారు. ఇలా అనేక సమస్యలను కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనరు ఎ. భార్గవ తేజ, డిప్యూటీ కమిషనర్ ఎస్‌వి. రమాదేవి, ఎంహెచ్ఒ డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి , సిటీ ప్లానర్ పి. ప్రదీప్ కుమార్ , మేనేజర్ చిన్నరాముడు , ఆర్ఒ జునీద్ , ఇతరసిబ్బంది పాల్గొన్నారు.


లక్కీటు వెంకటేశ్వర్లు విగ్రహస్థాపనకు శంకుస్థాపన చేస్తున్న బిసి నాయకులు

బిసిలకు రాజ్యాధికారం కావాలి

బిసి భవన్ వద్ద లక్కీ టు వెంకటేశ్వర్లు విగ్రహం ఏర్పాటు


భూమి పూజ నిర్వహించిన లక్కీ టు పిజి నరసింహులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

బిసిలకు రాజ్యాధికారం సిద్ధించే వరకు పోరాటం చేస్తామని బిసి నాయకులు లక్కీ టు పి జి నరసింహులు యాదవ్ అన్నారు. సోమవారం లక్కీటు వెంకటేశ్వర్లు విగ్రహానికి లక్కీ టు నరసింహులు యాదవ్ శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ లక్కీటు వెంకటేశ్వర్లు బిసి ల గుండెల్లో నేటికి నిలిచి ఉన్నాడని, ఆయన విగ్రహాన్ని బిసి భవన్ ఎదుట ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించడం సంతోష కరమని అన్నారు. ఆయన బిసి లకు అండగా నిలబడిన వ్యక్తి అని కొనియాడారు. అనంతరం యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అయ్యన్న యాదవ్ మాట్లాడుతూ బిసిల కోసం ప్రాణాలర్పించి కర్నూలు నగరంలోనే కాక జిల్లాలోనే తనదైన శైలిలో ముద్ర వేసుకున్న వ్యక్తి లక్కీటు వెంకటేశ్వర్లు అని పేర్కొన్నారు. రాజకీయంగా సామాజికంగా కుల పరంగా అన్ని రంగాల్లో బిసిలను ముఖ్యంగా యాదవులను ప్రోత్సహించి వారికి ఏ సమస్య వచ్చినా అండగా నిలబడిన వ్యక్తి లక్కీటు వెంకటేశ్వర్లు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కందివరుణ్ కుమార్ యాదవ్, లోకనాథ్ యాదవ్ , ప్రదీప్ వెంకటేష్ యాదవ్, హేమంత్ యాదవ్, మహేష్ యాదవ్ బిసి సంఘం నాయకులు. యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని బిఇడి కళాశాలలు బ్లాక్ టీచింగ్‌లో అక్రమాలకు పాల్పడుతున్న ప్రధానో పాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఆర్‌పిఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం డిఇఒను ఆయన కలిసి వినతి పత్రం అందజేశారు. బీడీ కళాశాలలో తప్పనిసరిగా బ్లాక్ టీచింగ్ నిర్వహించాల్సి ఉండగా ఎక్కడ అమలు కావడం లేదన్నారు. కొంతమంది ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బిఇడి విద్యార్థులకు బ్లాక్ టీచింగ్ నిర్వహించినట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రాలను ఇస్తున్నారని డిఇఒ దృష్టికి తెచ్చారు. దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. డిఇఒను కలిసిన వారిలో నాయకులు రాము, సాయి పాల్గొన్నారు.





విలేకరులతో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్

మహానందీశుని దర్శనం.. మరింత ప్రియం..

- సాంప్రదాయ దుస్తుల అదనపు భారం
- ఒక్కో భక్తుడిపై రూ. 600
- ఆలయ హుండీ ఆదాయానికి భారీగా గండి

ప్రజాశక్తి - మహానంది

ప్రముఖశైవక్షేత్రం మహానందిలో స్వామి వారి దర్శనం భక్తులకు మరింత ప్రియంగా మారింది. ఆలయంలోని పుష్కరిణి స్నానానికి కచ్చితంగా సాంప్రదాయ దుస్తులు ఉంటేనే అనుమతి అని ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేశారు. గతంలో రూ. 150 సేవా టికెట్‌తో దర్శనం చేసుకునే భక్తుడు ఈ ఏడాది జనవరి 1వ తేదీ నుండి సాంప్రదాయ దుస్తులకు, పుష్కరిణిలో స్నానానికి రూ. 600 అదనంగా చెల్లించాల్సి వస్తోంది.



మహానంది దేవస్థానంలో సాంప్రదాయ దుస్తులు ధరించిన వారికి మాత్రమే అనుమతి అని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

రాష్ట్రంలో ఉన్న ప్రముఖ ఆలయంలలో సాంప్రదాయ దుస్తులధారణ విధానం భక్తులు పాటిస్తున్నారు. కానీ మహానంది పుణ్యక్షేత్రంలో మొదటగా భక్తులు పుష్కరిణి స్నానం ఆచరించడం ఇక్కడి సంప్రదాయం. పుష్కరిణిలో స్నానం చేయు సమయంలో పురుషులు డ్రాయర్లు, మహిళలు లెగ్గిన్స్ ధరించడం గమనించిన చాలామంది భక్తులు అసభ్యంగా అనిపించి ఆలయ అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూడాలని అడిగారు. భక్తుల అసౌకర్యాన్ని గుర్తించిన ఆలయ అధికారులు పాలక మండలి సభ్యులు సాంప్రదాయ దుస్తులపై ఆలోచించారు. మహానంది దేవస్థానంలోని స్వామివారి గర్భాలయ ప్రవేశానికి 1వ తేదీ నుండి భక్తులు సాంప్రదాయ దుస్తులు తప్పకుండా ధరించాలని ఆలయ అధికారులు నిబంధన జారీ చేశారు. ఈ విషయాన్ని అదనుగా తీసుకొని ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులు హుటాహుటిన సాంప్రదాయ దుస్తుల అమ్మకానికి ప్రైవేటు టెండర్లను ఆహ్వానించి హెచ్చు పాటాదారునికి అప్పగించారు. గతేడాది డిసెంబర్ 26వ తేదీ సాంప్రదాయ దుస్తుల అమ్మకానికి టెండర్ పెట్టి భక్తులకు ఈ విషయంపై ఎటువంటి అవగాహన కల్పించకుండా జనవరి 1 నుంచి అమలు చేయడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసి గురి చేసింది. ఈ నిబంధనకు ముందు గర్భాలయ ప్రవేశానికి ఒక భక్తునికి 150 రూపాయలు ప్రవేశం ఉండేది. ప్రస్తుతం 150 సేవా టికెట్‌తో పాటు భక్తుడు 200 రూపాయల పంచ, వంద రూపాయలు కండువా కొనుగోలు చేయాల్సి వస్తుంది. అదే భక్తుడు ముందుగా లోపలి కోనేరులో స్నానం చేయాలంటే 200 రూపాయల పంచ, వంద రూపాయల కండువా కొనుగోలు చేయాలి. గతంలో లోపలి కోనేరులో స్నానమాచరించి గర్భాలయ ప్రవేశం సేవా టికెట్ 150 రూపాయలు వెచ్చించి దర్శనం చేసుకునేవారు. ప్రస్తుతం సేవా టికెట్ 150 రూపాయలతో పాటు మరో 600 రూపాయలు భక్తులు వెచ్చించాల్సి వస్తుంది. ఇదెక్కడి అన్యాయమని భక్తులు విమర్శిస్తున్నారు. గతంలో సాధారణ దర్శనం కోసం రోజుకు 200 నుండి 300 వరకు భక్తులు గర్భాలయం వద్ద ఉన్న హుండీలో ఒక్కరికి 150 రూపాయల చొప్పున హుండీలో వేసి స్వామివారి స్పర్శ దర్శనానికి వెళ్లేవారు. గతంలో ఒక్క రోజుకు 30,000 మంది చొప్పున భక్తులు స్వామి వారి హుండీలో వేసేవారు. నెలకు తొమ్మిది లక్షలు, సంవత్సరానికి కోటి 8 లక్షలు. ప్రస్తుతం సాంప్రదాయ దుస్తులతోనే గర్భాలయ దర్శనం అనేసరికి, గర్భాలయం వద్ద స్పర్శ దర్శనం కోసం 150 రూపాయలు హుండీలో వేసినా, సాంప్రదాయ దుస్తులు లేక వెనుతిరగాల్సి పరిస్థితులు చాలా ఉన్నాయి. ఇంత హుండీ ఆదాయం ఉన్నా కూడా అధికారులు, పాలక మండలి సభ్యులు సుమారు నాలుగున్నర లక్షల సాంప్రదాయ దుస్తుల ప్రైవేటు టెండర్ కోసం ఎందుకు అంతలా తాపత్రయపడ్డారో భక్తులకు అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది. అలాగే ఆలయ పరిసరాలలో మైకుల ద్వారా సాంప్రదాయం దుస్తులు ధరించాలని ప్రతి 10 సెకండ్లకు ఒకసారి ప్రైవేటు టెండర్ వారి కోసం ప్రచారం కోసం తెలుపుతున్నట్లుగా ఉంది. అదే శివనామ స్మరణ, వేద మంత్రాలు భక్తులకు మైకుల ద్వారా ఎల్లవేళలా వినిపిస్తే క్షేత్రం అంతా భక్తి భావంతో నిండి ఉంటుందని భక్తులు పేర్కొంటున్నారు. ప్రైవేటు టెండర్ దారుల లబ్ధి కోసం ఆలయ ఆదాయానికి ఇంత గండిపడుతున్నా అధికారులు, పాలకమండలి సభ్యులు ఎందుకు స్పందించడం లేదోనని భక్తులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులు, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, ఆలయ ఆదాయాన్ని పెంచుతూ, భక్తులకు స్వామి వారి దర్శనం సౌలభ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

నకిలీ విత్తనాలతో నష్టపోయిన

పత్తి రైతులను ఆదుకోవాలి

5న కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి
ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ/పాణ్యం

నంద్యాల, కర్నూలు జిల్లాల్లో 2022 ఖరీఫ్ సీజన్లో పత్తి పంట వేసి నకిలీ విత్తనాలు, అధిక వర్షాల వల్ల పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఎపి రైతు సంఘం ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి అధ్యక్షులు ఎ.రాజశేఖర్, ఉపాధ్యక్షులు టి.రామచంద్రుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవాలని కోరుతూ అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 5న కర్నూల్ కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాలో నంద్యాల జిల్లాలోని రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సోమవారం ఆళ్లగడ్డ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నంద్యాల జిల్లాతోపాటు కర్నూల్, అనంతపురం జిల్లాల్లో సుమారు 9 లక్షల ఎకరాల్లో పత్తి పంట వేసి మూడు జిల్లాల రైతాంగం తీవ్రంగా నష్టపోయినా రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం నష్టపరిహారం చెల్లించలేదన్నారు. నంద్యాల జిల్లాలో 83 వేల ఎకరాల్లో పత్తి పంట వేసిన రైతులకు ఎకరాకు ఒక క్వింటా పత్తి దిగుబడి కూడా రాలేదన్నారు. అందుకు ప్రధాన కారణం నంద్యాల జిల్లాలో సీడ్ వ్యాపారస్తులు విచ్చలవిడిగా నకిలీ విత్తనాలు అమ్మడమేనని అన్నారు. కోట్లాది రూపాయలు జిల్లా రైతాంగం నష్టపోయారన్నారు. జిల్లాలోని రైతు సంఘాలు ఆందోళన చేసిన ఫలితంగా జిల్లా వ్యవసాయ అధికారులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో పత్తి పంటలను పరిశీలన చేయించినా పూర్తిస్థాయిలో వివరాలు వెల్లడించలేదన్నారు. పత్తి రైతులకు ఎకరాకు రూ. 60 వేలు నష్టపరిహారంగా ఇవ్వాలని, నకిలీ విత్తనాలు విక్రయించిన కంపెనీలపైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా పథకాన్ని అమలు చేసి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకతీతంగా పత్తివేసి నష్టపోయిన రైతులందరూ ఈ నెల 5న చలో కర్నూల్ కార్యక్రమానికి తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ముని, వెంకటేశ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి

- జిల్లా వ్యాప్తంగా భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని సోమవారం పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంద్యాల పట్టణంలోని రామాలయంలోని వెంకటేశ్వర స్వామికి జిల్లా జడ్జి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, టిడిపి నాయకులు జగత్ విఖ్యాత్ రెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల అధినేత రామకష్ణారెడ్డి తదితరులు కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు అధ్యక్షులు సముద్రాల సూరయ్య, ప్రధాన కార్యదర్శి వంకదార మధుసూదన్ రావు, కోశాధికారి మాఘం గురు ప్రసాద్ పాల్గొన్నారు. **రుద్రవరం** సమీపంలో వెలసిన వాసాపురం వెంకటేశ్వర స్వామిని ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర రెడ్డి, ఆయన సతీమణి గంగుల ఇందిరమ్మ, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటీ అధ్యక్షుడు మధుసూదన రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, ఆళ్లగడ్డ డిఎస్‌పి సుధాకర రెడ్డి, సిఐ చంద్రబాబు నాయుడు, ఎస్సై నిరంజన్ రెడ్డి, ప్రముఖ డాక్టర్ హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు. **మహానంది :** మహానంది పుణ్యక్షేత్రంలోని కోదండరామ స్వామికి ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి, పాలక మండలి చైర్మన్ మహేశ్వర రెడ్డిల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. **ఆళ్లగడ్డ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీ నరసింహస్వామిని ఎమ్మెల్సీ గంగుల, మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి **(మిగతా 6లో..)**



ముక్కోటి ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించండి

- గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బియాండ్ ఎస్ఎల్ఏలో వుండి ఇప్పటివరకు ఓపెన్ చేయని మిడుతూరు, గడివేముల, ఆళ్లగడ్డ, నందికొట్కూరు తదితర 18 మండలాల తహశీల్దారులు, ఆత్మకూరు, డోన్ ఆర్డిఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిఆర్ఓ పుల్లయ్యను కలెక్టర్ ఆదేశించారు. గడివేముల, సిరివెళ్ల, మహానంది, ఆళ్లగడ్డ మండలాల సర్వేయర్లు బియాండ్ ఎస్ఎల్ఏ లో వున్న దరఖాస్తులను పరిశీలించకపోవడంపై, స్పందన సమస్యలను పరిష్కరించి సంబంధిత ఫోటోలను అప్లోడ్ చేయని అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. మధ్యాహ్నం నిర్వహించిన స్పందన సమావేశానికి వీడియో కాన్ఫరెన్స్లో గైర్హాజరైన ఎంపీడీవోలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డిని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్పందనలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు

స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామున్‌కు పలువురు జిల్లా అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో డిఆర్ఓ పుల్లయ్య, ఏవో శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, డిఆర్‌డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, ఈఈ రామ్మోహన్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



కేక్ కట్ చేస్తున్న కలెక్టర్, డిఆర్ఓ, జిల్లా అధికారులు

ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు సమంజసం కాదు : యుటిఎఫ్

ప్రజాశక్తి - నంద్యాల

జూపాడుబంగ్లా మండలం చాబోలు ప్రభుత్వ పాఠశాలలో పిల్లల అభ్యసన స్థాయి సరిగా లేవని ఒక ఉపాధ్యాయుడికి, ఉద్దేశ పూర్వకంగా ఒక ఉపాధ్యాయుడు సెలవు పెట్టాడని ఇద్దరికీ షోకాజు నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు పివి. ప్రసాదు, జె.సుధాకర్‌లు ఖండించారు. సోమవారం వారు మాట్లాడుతూ ఎస్‌జిటి ఉపాధ్యాయుడు నాలుగు రోజులుగా అస్వస్థతకు గురయి హెచ్‌ఎం అనుమతితో సెలవు పెడితే ఉద్దేశ్య పూర్వకంగా పెట్టాడని ఆరోపించడం అన్యాయమన్నారు. పిల్లలు వెనకబడటానికి అనేక కారణాలు ఉన్నాయని, ఈ సంవత్సరం ఇప్పటికి 5 విడతలుగా పాఠ్యపుస్తకాలు అక్టోబరు వరకు ఇచ్చారని, ఇప్పటికీ కొన్ని పాఠ్య పుస్తకాలు రాలేదని తెలిపారు. అయినప్పటికీ ఉపాధ్యాయులు వారి శాయ శక్తులా కృషి చేస్తున్నారని , లోపాలు ఉండడం ఎక్కడైనా సహజమని, వాటిని అధిగమించడానికి సలహాలు, సూచనలు చేస్తే సరిపోతుందని, అలా కాకుండా షోకాజు నోటీసులు లాంటివి ఇవ్వడం భయభ్రాంతులకు గురి చేయడమేనని అన్నారు. షోకాజ్ నోటీసులకు వారు ఇచ్చే సంజాయిషీకి సంతృప్తి చెంది, అక్కడితో ఫుల్ స్టాప్ పెడితే మంచిదని, అంతకు మించి వేధింపులకు గురి చేస్తే ఉపాధ్యాయ లోకం పోరాటాలకు వెనుకాడబోదని హెచ్చరించారు.



మాట్లాడుతున్న నాయకులు



విద్యుత్ స్తంభాలు నాటిస్తున్న అధికారులతో వైసిపి యువ నాయకుడు సింగతల మహేశ్వరరెడ్డి

కొండమాయపల్లిలో విద్యుత్ సమస్య పరిష్కారం

- వైసిపి యువ నాయకుడు సింగతల మహేశ్వరరెడ్డి

రుద్రవరం : మండలంలోని కొండమాయపల్లె పంచాయతీలో నెలకొన్న విద్యుత్ సమస్యను ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సహకారంతో పరిష్కరించినట్లు వైసిపి యువ నాయకుడు సింగతల మహేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కొండ మాయపల్లి గ్రామంలో విద్యుత్ స్తంభాలు తీగలు కావాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారన్నారు. దీంతో ఎమ్మెల్యే విద్యుత్ ఏఈ రాఘవేంద్ర రెడ్డికి వెంటనే సమస్యను పరిష్కరించాలని చెప్పడంతో 14 స్తంభాలు, కేబుల్‌ను లైన్‌ఇన్స్పెక్టర్ పుల్లయ్య, లైన్మెన్ మస్తాన్, సిబ్బందితో ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకుడు సింగతల మహేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తుల ఆకలి తీర్చడమే లక్ష్యం

ఆళ్లగడ్డ : అహోబిలం లక్ష్మీనరసింహ స్వామి దర్శనార్థం వచ్చే భక్తుల ఆకలి తీర్చడమే తమ లక్ష్యమని బలిజ అన్నదానం సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు పేర్కొన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం బలిజ అన్న సత్రంలో సోమవారం వారు మాట్లాడుతూ నిరంతరాయంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రుచికరమైన, నాణ్యమైన భోజనాలను ఉచితంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శెట్టి వెంగన్న, మర్రిపల్లె కృష్ణారెడ్డి, హరిఓం తదితరులు పాల్గొన్నారు

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

- గ్రామ సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గుర్రప్ప

శిరివెళ్ల : పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని మండలంలోని కోటపాడు సర్పంచి దూదేకుల హుస్సేన్ బీ గుర్రప్ప తెలిపారు. సోమవారం కోటపాడు గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. అభివృద్ధి పనులు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో శుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే వ్యాధులు దరిచేరవని అన్నారు. నాయకులు వంకదారి సుబ్బ సత్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ, ఎఎన్ఎం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో యాదవ సంఘం క్యాలెండర్‌ను యాదవ సంఘం మండల అధ్యక్షులు ఘన మద్దిలేటి యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు ఐకమత్యంతో సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు దాట్ల శ్రీరాములు యాదవ్, మద్దయ్య యాదవ్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు శివ కష్ణ యాదవ్, రంగస్వామి యాదవ్, గోపాల్ రాజు యాదవ్ ,మంగంపేట రమణ యాదవ్, పవన్ కుమార్ యాదవ్, లక్కీ మధు యాదవ్, పిల్లి నాగయ్య యాదవ్ ,చెరువు పల్లె లక్ష్మీనారాయణ యాదవ్, నంది వర్గం శ్రీనివాసులు యాదవ్, కొండరెడ్డి యాదవ్, వేములపాడు సుధాకర్ యాదవ్, రామాపురం వెంకటేశ్వర్లు యాదవ్, రవి యాదవ్ ,ఎర్రగుడి రామచంద్రుడు యాదవ్, తిమ్మాపురం కొత్తూరు యాదవ్, ఎర్రగుడి వెంకటేశ్వర్లు యాదవ్, యనకండ్ల చిన్న హుస్సేని యాదవ్, చెరుపల్లి మద్దిలేటి యాదవ్ ,చెర్లో కొత్తూరు కంబయ్య యాదవ్, మద్దిలేటి యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పిఆర్‌టియు క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

రుద్రవరం : రుద్రవరంలోని విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో పిఆర్‌టియు క్యాలెండర్, డైరీని ఎంఈఓ వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పిఎస్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, పలువురు పిఆర్టియు నాయకులు పాల్గొన్నారు.



యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్, ఎంపిడిఒలు

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - సంజామల

సంజామలలో యుటిఎఫ్ క్యాలెండర్‌ను తహశీల్దార్ మల్లికార్జునరావు, ఎంపిడిఒ విజయ్ కుమార్ రెడ్డిలు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పోరాడేది యుటిఎఫ్ అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఉపాధ్యాయులు వెంకటయ్య, దీపక్, రహీంతుల్లా, అనిల్, విజయ్, నరసింహుడు, మదార్ వలి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తులు

అవుకు : అవుకు మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఒ ఉమామహేశ్వరమ్మ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని లింగముడు గ్రామంలో అంగన్వాడీ కార్యకర్త ఈడబ్ల్యూఎస్ విభాగానికి, అవుకు సచివాలయం త్రీ పరిధిలో ఆయా ఎస్టీ విభాగానికి కేటాయించినట్లు తెలిపారు. కార్యకర్తకు పదవ తరగతి, ఆయా పోస్టుకు ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఈనెల 10వ తేదీ లోపు దరఖాస్తులను ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ డేగాని వెంకటేష్

ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

రుద్రవరం : ప్రతి విద్యార్థి చదువులో రాణిస్తూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సర్పంచ్ డేగాని వెంకటేష్ తెలిపారు. సోమవారం కోటకొండ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులు 24 మందికి ప్రభుత్వం తరపు ట్యాబ్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. **నంద్యాల :** అయ్యలూరు గ్రామంలోని ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలలో హెచ్‌ఎం సి.అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 8వ తరగతి విద్యార్థులకు జమాతె ఇస్లామి హింద్ నంద్యాల డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ సమద్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు, తలిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నరు.

హరి రామ జోగయ్య అరెస్టు అన్యాయం

కోవెలకుంట్ల : కాపు బలిజ ఉపకులాల రిజర్వేషన్ కోసం నిరాహార దీక్ష చేస్తున్న మాజీ మంత్రి చేగుండి హరి రామ జోగయ్య అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని బలిజ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బాల మురళీకృష్ణ తెలిపారు. సోమవారం స్థానిక బలిజ సంక్షేమ సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కాపు బలిజ రిజర్వేషన్ల అంశం దశాబ్దాలుగా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు మనోహర్, తిరుపాలు, పరంధామయ్య, పత్తి సురేష్, బాబు, నాగప్రసాద్, భాను, మాదాసి శ్రీనివాసులు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

విఆర్‌ఏలకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

నంద్యాల రూరల్ : విఆర్‌ఎల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి తక్షణమే క్షమాపణలు చెప్పాలని విఆర్ఏల సంఘం నద్యాల జిల్లా డివిజన్ అధ్యక్షుడు నారాయణ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలన్నారు.

నేడు ఆవాజ్ జిల్లా 2వ మహాసభ

నంద్యాల : నంద్యాల పట్టణంలోని కుబ్రా షాధిఖానాలో నేడు ఉదయం 11 గంటలకు అవాజ్ నంద్యాల జిల్లా 2వ మహాసభ అవాజ్ ఫౌండర్ షేక్ మొహమ్మద్ షఫీ ప్రాంగణంలో జరగనున్నట్లు జిల్లా కన్వీనర్ మస్తాన్ వలి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభకు రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ మహమ్మద్ షష్టి హాజరవుతున్నారని చెప్పారు. గత మూడు సంవత్సరాల నుండి నేటి వరకు జరుగుతున్న ముస్లిం మైనార్టీలపై, ప్రజాతంత్ర ఉద్యమం పైన జరిగిన అన్యాయాన్ని ప్రతిఘటిస్తూ ఆవాజ్ కమిటీ పోరాడిన సాధించిన విజయాలు, భవిష్యత్తులో చేయవలసిన కర్తవ్యాలపై చర్చించనున్నట్లు చెప్పారు. అలాగే నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఆవాజ్ నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ నెల 8, 9వ తేదీ గుంటూరులో రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, జయప్రదం కోసం అందరూ అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.

రాష్ట్ర పోటీల్లో ఇల్లూరు కొత్తపేట విద్యార్థుల ప్రతిభ

బనగానపల్లె : మండలంలోని ఇల్లూరు కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపినట్లు ప్రధానోపాధ్యాయులు శేషాచలం రెడ్డి సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ గతవారంలో కదిరి, పొద్దుటూరులో జరిగిన అండర్-14 వాలీబాల్ బాల్, బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు వినీల, మధు, నరసింహులు ప్రతిభ చూపి తృతీయ స్థానం పొందినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పిఈటి నాగేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ. 3 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ

నంద్యాల : నంద్యాల ఖిద్మత్ సొసైటీ ఆధ్వర్యంలో 9 మందికి సోమవారం రూ. 3 లక్షలు వడ్డీ రహిత ఋణాలు పంపిణి చేసినట్లు బ్యాంక్ మేనేజర్ ముహమ్మద్ ఫయాజ్ తెలిపారు. బియంసి అధ్యక్షులు నవాజ్ ఖాన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముఫ్తి మౌలానా ముహమ్మద్ అక్రం, జమాఆతె ఇస్లామీ హింద్ నంద్యాల శాఖ అధ్యక్షులు అబ్దుల్ సమద్, సొసైటీ కార్యదర్శి అబ్దుల్లా, డైరెక్టర్లు జకరియా, ఆసీఫ్, అలీం, టీవి ముస్తఫా, హాఫిజ్ షోయబ్ జుమా, అకౌంట్ నూరుల్ హఖ్, ఫీల్డ్ అసిస్టెంట్లు బద్రు, ఫయాజ్ పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి : టిడిపి

కొలిమిగుండ్ల : ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న వైసిపి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలని టిడిపి మండల అధ్యక్షుడు మూల రామేశ్వర్ రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని తుమ్మలపెంట గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని సిఎం జగన్ రెడ్డి మోసపు హామీలు ఇచ్చారన్నారు. నాయకులు తోట అమర్నాథ్ రెడ్డి, మల్లారెడ్డి, తోట పరమేష్ రెడ్డి, హుస్సేన్ రెడ్డి, బాయికాడి హుస్సేన్, లక్ష్మి నారాయణ రెడ్డి, బూత్ ఇంచార్జిలు, బూత్ స్థాయి ఏజెంట్లు, సెక్షన్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

గోరుకల్లు నీటిమట్టంపై జాగ్రత్తగా ఉండాలి : డిఇ

పాణ్యం : పాణ్యం మండలంలోని గోరుకల్లు రిజర్వాయర్ నీటి మట్టంపై ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ జాగ్రత్తగా ఉండాలని డిఇ రాజశేఖర్ సిబ్బందికి సూచించారు. సోమవారం గోరుకల్లు రిజర్వాయర్ నీటి మట్టాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగిల్ పనులకు రూ. 70 లక్షలు మంజూరయినట్లు చెప్పారు. కరకట్ట ఎత్తు పెంచాల్సి వుందని, ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపామని, త్వరలోనే పనులు ప్రారంబించే అవకాశం వుందని తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేసి ,టూరిజం వారు శ్రద్ధ వహిస్తే ఈ ప్రాజెక్ట్ మరో ట్యాంక్ బండ్‌లా మారి యువతకు ఉపాధి లభిస్తుందని ప్రజలు విన్నవించారు. కార్యక్రమంలో ఇఇ శుభ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.




మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్

నకిలీ విత్తనాలు, అకాల వర్షాలతో నష్టపోయిన

రైతులను ఆదుకోవాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - ఆత్మకూర్

నకిలీ విత్తనాలు,అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక డాక్టర్ ఏ. ధనుంజయ మీటింగ్ హాల్ నందు రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు బి రామేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ. రాజశేఖర్ మాట్లాడుతూ నాసి రకం, నకిలి విత్తలనాతో పత్తి రైతులు దారుణంగా నష్టపోయారని అన్నారు. కంపెనీలపై చర్యలు తీసుకోని, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వంపైన ఒత్తిడి తెచ్చినప్పటికీ ఏమాత్రం స్పందించకపోవడం దారుణం అన్నారు. రైతులకు న్యాయం చేయాలని ఈనెల 5వ తేదీన కర్నూల్‌లో ధర్నా చౌక్‌లో జరిగేటువంటి మహా ధర్నాకు పెద్ద ఎత్తున నంద్యాల జిల్లానుండి రైతులు కదలి రావాలని వారు విజ్ఞప్తి చేశారు. మహాసభలో తెలుగు రైతు రాష్ట్ర నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యులు పి మధు, ప్రజా సంఘాల నాయకులు, రైతు సంఘం నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. నాయకులు యాదాటి నాగేంద్రుడు,సుబ్బరాయుడు, సంజీవ రాయుడు, టి వెంకటేశ్వరరావు, పి వెంకటేశ్వర్లు, ఈరన్న,మా బాష, సుధాకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలి

- విఆర్ఒ, విఆర్ఎలు డిమాండ్

ప్రజాశక్తి - ప్యాపిలి

భూపంపిణి కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి విఆర్ఓ, వీఆర్ఏలతో అవినీతి ఉందని మాట్లాడడం సరికాదని, ఆ వాఖ్యలను ఎమ్మెల్యే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థకు ఆధారం, మూల స్తంభాలు విఆర్ఒ, విఆర్ఎలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ మారుతి, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి,రామానాయుడు ఓబులేసు అనుమన్న నబి రసూల్ విఆర్ఓ వీఆర్ఏలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయం

ఆళ్లగడ్డ : ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి అన్నారు. పట్టణంలోని 9వ సచివాలయ పరిధిలో ఉన్న 18వ వార్డు ఆశ్రమం వీధిలో సోమవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల, కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి (వాసు)తో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అంతకు మునుపు ఆశ్రమం వీధిలో కొలువుదిరిన గంగమ్మ తల్లికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఎంపిపి గజ్జల రాఘవేంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు శీలం సురేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే గంగుల

పోలీస్ స్టేషన్ చేరిన బోట్ల పంచాయతీ

- లైసెన్ ఉంటేనే బోట్లు తిప్పండి : సిఐ



స్టేషన్ ముందు గుమ్ము కూడిన బోట్ల నిర్వాహకులు

ప్రజాశక్తి కొత్తపల్లి

ఆంధ్ర-తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లోని సిద్దేశ్వరం-సోమశిల గ్రామాల మధ్య ఉన్న కృష్ణానదిలో రాష్ట్రాల ప్రజలను దాటించే మరబోట్ల నిర్వాహకులు, దళారుల మధ్య చోటు చేసుకున్న వివాదం చిలికి చిలికి పోలీసు స్టేషన్‌కు చేరుకుంది. సోమవారం కొత్తపల్లి మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో ఆత్మకూరు సీఐ సుబ్రమణ్యం సోమశిల, సంగమేశ్వరం, సిద్దేశ్వరం ఘాట్ నిర్వాహకులు, దళారులతో మాట్లాడారు. ఇరువురు కూడా నిబంధనల ప్రకారం లైసెన్స్ కలిగి ఉంటేనే బోట్లు తిప్పాలన్నారు. అలా కాకుండా నిబంధనలు అతిక్రమించే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు. అయితే సోమశిల ఘాట్ బోట్ నిర్వాహకులు మాట్లాడు తూ 40 ఏళ్లుగా తాము బోటు నిర్వహణ సాగిస్తున్నామని, తెలంగాణ ప్రాంతానికి చెందిన దాదాపు 90 శాతం మంది పర్యాటకులు సంగమేశ్వర క్షేత్రాన్ని దర్శించుకునేందుకు వస్తుంటారని, వీరిని తరలించేందుకు తాము సంగమేశ్వరం ఘాట్ బోట్ల నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. కానీ రెండు వారాలుగా సిద్దేశ్వరంలో ఎలాంటి ఓటు, రేషన్, నివాసం లేని దళారులు తమకు డబ్బులివ్వాలని, లేకుంటే బోట్లు తిప్పకుండా చేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. న్యాయం చేయాలని కోరారు. సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను కలిసి సామరసంగా పరిష్కరించుకోవాలని ఇరు వర్గాలకు సూచించారు.

నేలబిలం మల్లేశ్వర స్వామి ఆలయానికి విరాళం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోనే బందర్లపల్లె గ్రామ సమీపంలో వెలిసిన నేలబిలం మల్లేశ్వర స్వామి ఆలయానికి మహీంద్ర షోరూం సభ్యులు బాచం రామ్మోహన్ రెడ్డి రూ. 25 వేలు విరాళంగా సోమవారం అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ బాలవెంకటరెడ్డి మాట్లాడుతూ విరాళాన్ని దేవస్థానం అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పెన్షన్లు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పెన్షన్లు ఇవ్వాలని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. సోమవారం బండి ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన నూతన పెన్షన్ల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అర్హులైన పేద ప్రజలందరికీ అన్ని రకాల పింఛన్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, ఎంపీపీ దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్ వెంకట్రామిరెడ్డి, మాజీ సింగల్ విండో పర్సన్ చిన్న సుబ్బారెడ్డి, సర్పంచ్ ఎన్నికలు సంధ్య, జడ్పిటిసి సభ్యురాలు గ్రామతుల శర్మ, ఏడిఏ రాజశేఖర్, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** వైసిపి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం చాగలమర్రి మండలం మద్దూరు గ్రామంలో ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పింఛన్లను ఆయనతో పాటు ఆయన సతీమణి గంగుల ఇందిరమ్మలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మతాలకు, పార్టీలకు, వర్గాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ఈ నెల నుండి పింఛన్ పైకాన్ని 2750 రూపాయలకు పెంచి మరింతగా ఆదుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న మేలును మరువవద్దని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరభద్రుడు, వైసీపీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దస్తగిరి, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, కార్యదర్శి స్వర్ణకుమార్, వీఆర్వో వెంకట రామిరెడ్డి, గ్రామ సచివాలయ వెల్ఫేర్ రాజ్ కుమార్, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. **బేతంచర్ల :** రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక షాదీఖానాలో మండలానికి మంజూరైన నూతన పెన్షన్ల పత్రాలను ఎంపీడీవో యంగన్న అధ్యక్షతన వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండల వైసీపీ నాయకులు ముర్తు జావలి, నాగరాజ్ బాబుల్ రెడ్డి, ఖాజా హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** వైఎస్ఆర్ పెన్షన్ పేదలకు వరంలాంటిదని సర్పంచి రామాంజనే యులు, వైసిపి నాయకులు బి.వి.జగదీష్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గోర్విమానిపల్లె గ్రామం సచివాలయంలో పింఛన్లను లబ్ధిదారులకు సర్పంచి బి.రామాంజనేయులు, వైసిపి నాయకులు బి.వి.జగదీష్, రామకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో కొత్తగా 17 పింఛన్లు మంజూరయినట్లు చెప్పారు. అనంతరం సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గుర్రన్న, రామక్రిష్ణ, సూరుడు, క్రిష్ణయ్య, సచివాలయ ఉద్యోగులు, పింఛన్‌దారులు పాల్గొన్నారు. **పాములపాడు :** పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్స్ ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. సోమవారం పాములపాడు ఎంపీడీవో కార్యాలయం నందు కొత్తగా మంజూరైన పెన్షన్స్ ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం విడతల వారిగా పెన్షన్స్‌ను ముఖ్యమంత్రి పెంచుతున్నాడని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రత్న రాధిక ఎంపీడీవో సుమిత్రమ్మ, ఎంఈఓ బాలాజీ నాయక్, ఆత్మకూరు సిఐ సుబ్రహ్మణ్యం, ఐకెపి ఎపిఎం అనురాధ, ఎస్సై అశోక్, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ నెంబర్ ముర్తుజా అలీ, నాయకులు రాజన్న స్వామి, దాసు, అధికారులు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.


పింఛన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి


పింఛన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ గంగుల


పింఛన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఆర్థర్


సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న సర్పంచి రామాంజనేయులు

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం : యుటిఎఫ్

ప్రజాశక్తి - పాములపాడు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రభుత్వంపై పోరాటం చేయడమే యుటిఎఫ్ ధ్యేయం అని మండల కార్యదర్శి శ్రీనివాసులు నాయక్ అన్నారు. యుటిఎఫ్ డైరీ క్యాలెండర్లను ఎంఈఓ బాలాజీ నాయక్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. సమస్య లపై నిరంతరం యుటిఎఫ్ పోరాడుతుందని ఆయన అన్నారు. సిపిఎస్‌ను రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఇబ్రహీం, మండల గౌరవ అధ్యక్షులు సుంకన్న, సిపిఎస్ కన్వీనర్ రాజీవ్, జిల్లా కౌన్సిలర్ విజయకుమార్, సీనియర్ నాయకులు మేరీ ఎలిజిబెత్, వెంకటేశ్వర్లు, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు. **పగిడ్యాల :** యుటిఎఫ్ క్యాలండర్‌ను, డైరీని మండల విద్య శాఖాధికారి పి సుభాన్ చేతుల మీదుగా స్థానిక ఎఆర్సి భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఇఒ, యుటిఎఫ్ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కే సత్యనారయణ, శంషర్‌ఖాన్,గౌరవ అధ్యక్షులు కె చంద్రశేఖర్‌బాబు,జిల్లా మహిళ కౌన్సిల్ సభ్యురాలు నాగజ్యోతి,నాయకులు శేషన్న,పాండురంగ, మల్లికార్జున,వాసు, వరలక్ష్మీ, అబుఖాసిం, ఆశిక్,ఇక్బాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


యుటిఎఫ్ క్యాలండర్,డైరి అవిష్కరణ చేస్తున్న దృశ్యం

కన్నుల పండుగగా ఘణ మద్దిలేటి స్వామి కళ్యాణోత్సవం

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలంలోని ఆర్ఎస్ రంగాపురం పరిధిలో ఎర్రమల కొండల్లో.. మద్దులేరు సమీపాన కొలువైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవము కన్నుల పండుగగా జరిగింది. సోమవారం వేకువజాము నుండి స్వామి అమ్మవార్లకు వేద పండితులు అర్చకులు అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి స్వామివారి ఉత్తర ద్వార భక్తులు దర్శించు కున్నారు. అనంతరం ఈవో పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ సీతారామ చంద్రుడు ఆధ్వర్యంలో సీఐ ప్రియతమ రెడ్డి, ధర్మకర్తలు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పాద మండపం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదిక దగ్గరకు మంగళ వాయిద్యాలతో కొచ్చారు. అనంతరం వేద పండితులు జ్వాలా చక్రవర్తి, ప్రధాన అర్చకుడు మద్దిలేటి స్వామి ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ తంతును నిర్వహించారు. వ్యాఖ్యాత హైగ్రీవ ఆచార్యులు చేసిన ఆధ్యాత్మిక ప్రసంగం భక్తులను ఎంతోగాను ఆకట్టుకుంది. పలు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు.


కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న పండితులు, అర్చకులు, ఆలయ అధికారులు

వివిధ పోటీలు : జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో 26 జట్లు పాల్గొనగా ప్రథమ విజేత డోన్ మండలం విద్యపల్లి గ్రామ జట్టు నిలిచింది. రెండవ విజేత ఓర్వకల్లు మండలం, ఎన్ కొంతలపాడు జట్టు, మూడవ విజేత ఆర్ఎస్ రంగాపురం, నాలుగవ విజేత ఓర్వకల్లు మండలం కొమరోలు గ్రామ జట్టు, ఐదవ విజేత పత్తికొండ మండలం చందోలు గ్రామం జట్టులు గెలుపొందాయి. విజేతలకు ఆలయ చైర్మన్ బి రామచంద్రుడు, ఈవో పాండు రంగారెడ్డిల ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఎద్దుల బండ లాగుడు, బల ప్రదర్శన పోటీలు పాలపండ్ల ఎద్దుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, స్టేట్ మటన్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ కమిటీ సభ్యులు, ఉమ్మడి జిల్లాల స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


పట్టు వస్త్రాలు తీసుకొని వెళ్తున్న దృశ్యం


బండ లాగుడు పోటీలు

వైభవంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి

(5వ పేజీ తరువాయి..)

దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు వేదమంత్రులతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే పట్టణంలోని శివాలయంలో మాజీ మంత్రి అఖిలప్రియ ప్రత్యేక పూజలు నిర్వహించారు. **బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల, ఉయ్యాలవాడు** మండలాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. **వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు చాగలమర్రి :** మండలంలోని వివిధ గ్రామాలలోని ఆలయాలలో సోమవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని మద్దూరులోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారం ద్వారా భక్తుల దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ఆయన సతీమణి గంగుల ఇందిరమ్మలు దర్శించుకుని పూజలు నిర్వహించారు. అంతకు ముందు విప్ గంగులకు ఆలయం వద్ద ఆలయ కమిటీ అధ్యక్షుడు దస్తగిరి, ఈవో నరసయ్యల ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు వీరభద్రుడు, వైసిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు వెంక టరమణ, నేలంపాడు సర్పంచ్ ప్రతాపరెడ్డి సాగునీటి సంఘ అధ్యక్షుడు శేష రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, వైసిపి నాయకులు డాబా మనోహర్ రెడ్డి, రమణారెడ్డి, సుదర్శన్ రెడ్డి, శివ, మల్లేశ్వరరెడ్డి, మాబుషరీఫ్, రెహమాన్, మహబూబ్ వలి తదితరులు ఉన్నారు. **భూమా అఖిల ప్రియ ప్రత్యేక పూజలు :** శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామికి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ, ఓబులమ్మ, మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి, టిఎన్‌టెయుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు, బీసీ సెల్ నంద్యాల పార్లమెంట్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు, టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం, అంజి ఓబన్న,వెంకటేశ్వర్లు, రమణయ్య, వెంకటసుబ్బయ్య, సుబ్బారాయుడు, మాబు వల్లి,భాస్కర్ రెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ భూమా కిషోర్ రెడ్డి, మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి తనయుడు గంగుల ఫణి కృష్ణారెడ్డిలు కూడా ప్రసన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. **మిడుతూరు:** మండల కేంద్రం, గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. **ఆత్మకూర్ :** పట్టణం, గ్రామాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు.


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ గంగుల దంపతులు



రావణ వాహనంపై మల్లేశ్వరుడు

శ్రీశైలం : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి, అమ్మవార్లకు రావణవాహనసేవ నిర్వహించారు. ఉత్సవమూర్తులను ఆల య ద్వారా ప్రధాన వీధుల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామియే మూలం దర్శించుకున్నారు.

తైక్వాండో రాష్ట్రస్థాయి విజేతలకు అభినందన

ప్రజాశక్తి - నంద్యాల

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డలో గత వారం నిర్వహించిన రాష్ట్రస్థాయి అంతర జిల్లాల తైక్వాండో పోటీలలో నంద్యాల ఎస్‌డిఆర్ స్కూల్‌కు చెందిన సాయి తేజ అండర్-17 బాలికల విభాగంలో, సూర్య తేజ రెడ్డి అండర్-14 బాలుర విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఇదే పాఠశాలకు చెందిన ముని దీపిక రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా జట్టు తరుపున పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా సమాఖ్య కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా తైక్వాండో సంఘం అధ్యక్షులు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ విజేతలను సత్కరించారు. కోచ్‌లు సర్దార్, షానావాజ్‌లను అభినందించారు. క్రీడలలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఎస్‌డిఆర్ స్కూల్ చైర్మన్ కొండారెడ్డికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల, టివి, సినీ నటుడు యస్ఆర్ఎస్ ప్రసాద్, తైక్వాండో కోచ్‌లు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనలకు విశేష స్పందన

- టిడిపి జిల్లా అధ్యక్షులు గౌరు వెంకట్ రెడ్డి

గప్రజాశక్తి - పాములపాడు


మాట్లాడుతున్న గౌరు వెంకట్ రెడ్డి

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని చంద్రబాబు పర్యటనలకు ఊహించని రీతిగా అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొంటున్నారని, గుంటూరు జిల్లాలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన కుటుంబాలకు టిడిపి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరవ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన జూటూరులో ఓ ఫంక్షన్‌కి హాజరై అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రంలో ఎక్కడ పర్యటించిన ప్రజల అత్యధిక సంఖ్యలో పాల్గొంటున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో నందికొ ట్కూర్ అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, టిడిపి మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, గోవిందు, మధు, కృష్ణ, సత్యనారాయణ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కృష్ణయ్య, అబ్దుల్ ఆఫీస్ పాల్గొన్నారు.

అర్హులందరికీ జగనన్న తోడు రుణాలు : ఎపిఎం

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

అర్హులైన ప్రతి ఒక్కరికీ జగనన్న తోడు రుణాలు ఇప్పించాలని ఎపీఎం అంబమ్మ సూచించారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం బుక్ కీపర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబమ్మ మాట్లాడుతూ..బుక్ కీపర్లు వారానికి 10 మంది చొప్పున జగనన్న తోడు రుణాలు ఇప్పించాలన్నారు. చిరు వ్యాపారులతోపాటు సంప్రదాయ చేతివృత్తులవారు వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడకుండా, అధిక వడ్డీల భారాన్ని మోసే అవసరం అనేది లేకుండా వీరికి వడ్డీ లేని రుణాలు ఇప్పించాలన్నారు. జగనన్న కాలనీల్లో గృహాలు మంజూరు అయిన ప్రతి లబ్ధిదారునికి రూ.35 వేల అదనపు రుణం ఇప్పించాలని, స్వనిధి పథకం లబ్ధిదారుల ఎంపికలు త్వరితంగా పూర్తి చేయాలని అన్నారు. జగనన్న తోడు రుణ లక్ష్యాలు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. సమావేశంలో ఎంపిపి సువర్ణమ్మ, ఎంపీడీవో మంజులావాణి, పీఆర్ ఏఈ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో, సీసీలు నాగన్న, నాగేశ్వరరావు, గాంధీ, జయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో, అధికారులు

జెడ్పీటీసికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంఇఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజి జెడ్పీటిసి,ఉమ్మడి జిల్లా ఖోఖో అసోసియేషన్ పుల్యాల నాగిరెడ్డి, సర్పంచు పెరుమాళ్ళ శేషన్నలకు ఎంఇఒ సుభాన్,ఉపాధ్యాయుడు మధుసుధన్‌రెడ్డి సిబ్బంది నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. గత చేదు పరిస్థితులను మరిచి నూతన సంవత్సం నుంచి నూతనోత్సహంతో ఆయురారోగ్యలతో ప్రజలకు సేవ చేయలని వారు కోరారు.

గ్రామాల్లో గ్రామసభ ప్రణాళికలు

ప్రజాశక్తి - మిడుతూరు

మండలంలోని కనుమూరు, చౌటుకూరు గ్రామాల్లో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలలో సర్పంచ్ జీవరత్నం, చౌట్కూర్ గ్రామ సర్పంచ్ మదర్ సాహెబ్ గ్రామంలోని వివిధ రకాల ప్రణాళికలను గ్రామసభలో తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ రవి, కళ్యాణ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

మహారాజ శ్రీ డోన్ సీనియర్ సివల్ జడ్జి గారి కోర్టులో

IP No.76/2022

కె.లింగన్న S/o కె.రాముడు
R/o. H.No. 2-40, గుడిపాడు గ్రామం,
ప్యాపిలి మండలం. ...అర్జిదారుడు

-Vs-

1. M.వేణు S/o M. క్రిష్ణయ్య
R/o. కూరగాయల మార్కెట్,
H.No.7/32, సిమెంట్ నగర్ గ్రామం,
నంద్యాల జిల్లా.
2. R.చిన్న వెంకట రెడ్డి
S/o. లేట్ తిప్పారెడ్డి,
R/o. 1-81, గుడిపాడు గ్రామం,
ప్యాపిలి మండలం, నంద్యాల జిల్లా.
3. K.నారాయణ స్వామి
S/o. లేట్ వెంకట రాముడు,
R/o. 1-81, గుడిపాడు గ్రామం,
ప్యాపిలి మండలం, నంద్యాల జిల్లా.
4. N. వెంకటేశ్వర్లు S/o. ఎన్.పుల్లన్న
H.No.6/1, R/o. హెచ్.టైప్ కాలనీ,
పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరి, సిమెంట్ నగర్ గ్రామం,
బేతంచర్ల మండలం, నంద్యాల జిల్లా.
5. K.అనుమల ప్రసాద్ S/o. K. తిమ్మప్ప
H.No.7/102, R/o. జి.టైప్ కాలనీ,
పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరి, సిమెంట్ నగర్ గ్రామం,
బేతంచర్ల మండలం, నంద్యాల జిల్లా.
6. T.విరభద్రుడు S/o. T. దేవన్న,
H.No.1/29, R/o. ల్యాండ్ కొట్టాలు, నియర్
పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరి, సిమెంట్ నగర్ గ్రామం,
బేతంచర్ల మండలం, నంద్యాల జిల్లా. ...రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

కర్నూలు జిల్లా ప్రస్తుతం నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం & ప్యాపిలి మండల ప్రజలకు తెలియజేయడమేమనగా పై నంబరు ఐ.పి.లో అర్జిదారుడు K.లింగన్న తండ్రి K. రాముడు H.No.2-40, గుడిపాడు గ్రామం, ప్యాపిలి మండలం, తనను దివాళా దారుగా తీర్మానం చేయమని కోరుతూ పై కోర్టులో అర్జీదాఖలు చేసినాడు. ఇందుపైన ఎవరికైననూ ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 06-01-2023 వ తేదిన పగలు 10-30లకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

M. NAGABUSHANA REDDY, M.A.LLB
A. SREEDHAR, B.Sc.BL
V. RAVI PRAKASH, B.A.BL
S.HEENA BEGUM, B.Com.(Comp)LLB
అర్జీదారు పరం న్యాయవాదులు
Dhone-518222, Nandyal (Dt), A.P.
Cell : 9440294133

విద్యార్థి దశలోనే సప్దర్ హష్మి ఉద్యమాలు : ప్రజా నాట్య మండలి

ప్రజాశక్తి - డోన్

సప్దర్ హష్మీ విద్యార్థి దశలోనే ఎస్ఎఫ్ఐ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని ప్రజానాట్య మండలి జిల్లా కన్వీనర్ కోయలకొండ నాగరాజు అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలంలో నక్కి హరి అధ్యక్షతన హష్మీ చిత్ర పటానికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కోయలకొండ నాగరాజు మాట్లాడారు. హష్మీ ఆశయాల సాధనకోసం ప్రజా నాట్యమండలి కళకారులు పనిచేస్తున్నారని అన్నారు. ఎస్ అబ్దుల్ రహి మాన్, రాముడు రాజన్న, పెద్దన్న, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** దోపిడీ గుట్టును రట్టుచేసి కార్మికవర్గాన్ని ఒకతాటిపై సమ్మె సైరన్ మోగించేందుకు దోహదపడిన "హల్లబోల్" అని ప్రజా నాట్య మండలి నాయకులు కె.జె. చంద్రశేఖర్, డి. వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు ఏ. రణధీర్, నాయకులు పి. సుధాకర్‌లు అన్నారు. పట్టణంలోని సుదర్శన వర్మ భవన్ నందు సర్దార్ హస్మి వర్ధంతి సందర్భంగా ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రజాసంఘాల నాయకులు మా బాష, వీర న్న, ఏ. సురేంద్ర బాబు, శిలార్, ఆర్.వి. భాస్కర్, చాంద్, కలిముల్లా, ఫారూక్, నాగేంద్ర


హష్మీ చిత్రపటంకు నివాళులర్పిస్తున్న దృశ్యం


ఆత్మకూరులో..

ప్రజల పక్షాన నిలిచే పత్రిక ప్రజాశక్తి

ప్రజాశక్తి - బేతంచెర్ల

సమాజంలో రాజకీయాల కతీతంగా ప్రజల పక్షాన నిలిచే పత్రిక ప్రజాశక్తి పత్రిక అని బేతంచెర్ల మండలం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి అన్నారు. ప్రజాశక్తి 2023 క్యాలెండర్‌ను సిఐటియు సీనియర్ నాయకులు ఎస్ సాధిక్ హుస్సేన్, గురుమానకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాగభూషణం రెడ్డి. చైర్మన్ చలం రెడ్డి మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో దాదాపు నాలుగు దశాబ్దాలుగా ప్రజల పక్షాన ఉంటూ ప్రజల అవసరాలు ఇబ్బందులు ఆకలి బాధలను సమాజానికి తెలిపి, ప్రజాశక్తి పత్రిక ఏ పక్షపాతం లేకుండా నిలుస్తుందని వారన్నారు. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ మీడియా కార్పొరేట్ పత్రికలు ఎన్ని ఆవిర్భవించిన ప్రజాశక్తి పత్రికకు సమాజంలో ప్రత్యేకత ఉందని అన్నారు. అందుకే ప్రజాశక్తి పత్రికలు ఆదరించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు. వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు, ఎద్దులన్న, నాగేశ్వరరావు, శివయ్య, మనోహర్, ఎస్ఏ కలాం, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** ఎల్లపుడు ప్రజలపక్షాణ పోరాడే పత్రిక ప్రజాశక్తి అని తహసిల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపీడీవో ఫజల్ రహమాన్ అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజాశక్తి ఆఫీస్ క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్క రించా రు. కార్యక్రమంలో డిటి మారుతి, ఏవో షేక్షావలి, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, ఆర్ఐ, జంగం చంద్రయ్య, వీఆర్వోలు పాల్గొన్నారు.


ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిపి నాగభూషణం రెడ్డి, చైర్మన్ చలం రెడ్డి, తదితరులు